తీన్మార్
తెలుగు దినపత్రిక

## గాజాలో జర్నలిస్టుల దురవస్థ

ఇజ్రాయెల్- హమాస్ తీవ్రవాదుల మధ్య జరుగుతున్న యుద్ధం ప్రారంభమై పది వారాలు కావస్తోంది. ఐక్యరాజ్యసమితి, అమెరికా, కొన్ని అరబ్ దేశాలు ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ ఇప్పట్లో కాల్పుల విరమణ సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదు. హమాస్‌ను పూర్తిగా అంతం చేసే లక్ష్యంతో గాజా లో ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడుల్లో ఇప్పటి వరకు 20,057 మంది చనిపోయారని, 53,320 మంది గాయపడ్డారని అక్కడి వైద్యాధికారులు తెలిపారు. వీరిలో 65 శాతానికి పైగా మహిళలు, చిన్నారులే వున్నారని వెల్లడించారు. మరోవంక, ఇప్పటి వరకు 7 వేల మంది హమాస్ మిలిటెంట్లను హతమార్చామని ఇజ్రాయెల్ ప్రకటించింది. గాజాలో 5.76 లక్షల మంది ప్రజలు తీవ్రమైన ఆకలి, కరువు పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు ఐక్యరాజ్య సమితి ఆగెంసీఈలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దాదాపు ప్రతి ఒక్కరూ తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నట్లు హెచ్చరిస్తున్నాయి. ఈ మారణ హోమంలో జర్నలిస్టుల పరిస్థితి మరింత జటిలంగా మారుతున్నది. ఇంత వరకు ఇటువంటి ఘర్షణలతో మరెక్కడా జరగని విధంగా ఒక దేశంలో అత్యధికంగా జర్నలిస్టులు మృత్యువాతపడుతున్నారు. సగటున ప్రతి రోజు కనీసం ఒక జర్నలిస్ట్ చనిపోతున్నారు. కమిటీ టు జర్నలిస్ట్స్ (సిపిజె) తాజా నివేదిక ప్రకారం ఘర్షణలు ప్రారంభమైన అక్టోబర్ 7 నుండి డిసెంబర్ 20, 2023 నాటికి కనీసం 68 మంది జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలు హత్యలకు గురయ్యారు. వారిలో 61 మంది పాలస్తీనియన్లు, నలుగురు ఇజ్రాయెలీలు, ముగ్గురు లెబనీస్ వారున్నారు. సగం కంటే ఎక్కువ మరణాలు, అంటే 37 యుద్ధం ప్రారంభమైన మొదటి నెలలో సంభవించాయి. 1992 నుండి ప్రపంచంలో జర్నలిస్టుల మరణాలను నమోదు చేస్తున్న సిపిజె ఇప్పటి వరకు ఒకే నెలలో, అదీ ఒకే దేశంలో అంత మంది జర్నలిస్టులు హత్యలకు గురవడం ఎక్కడా చూడలేదని సిపిజె అధ్యక్షుడు జోడీ గిన్స్‌బర్గ్ తెలిపారు. స్థానిక పాలస్తీనా జర్నలిస్టులు తమ ప్రాణాల పట్ల భయంతో జీవిస్తూనే గాజా నుండి వార్తా కథనాలు పంపుతున్నారని చెప్పారు. పారిస్‌కు చెందిన రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ 'మీడియా సిబ్బందిని రక్షించడానికి అంతర్జాతీయ సమాజం చేస్తున్న విజ్ఞప్తులను ఇజ్రాయెల్ పట్టించుకోకుండా గాజా స్ట్రిప్‌లో జర్నలిజం నిర్మూలన ప్రక్రియలో వుంది' అని హెచ్చరించింది. అక్కడ విలేకరులకు సురక్షితమైన ఆశ్రయం లేదు. వెళ్ళడానికి మార్గం లేదు. ఒకరి తర్వాత ఒకరు హత్యలకు గురవుతున్నారు. అక్టోబర్ 7 నుండి పాలస్తీనా భూభాగం జర్నలిజం నిజమైన నిర్మూలనకు గురైంది అని పేర్కొంది. ఈ నెల ప్రారంభంలో అల్ జజీరా కెమెరా ఆపరేటర్ సమీర్ అబుదాకా డ్రోన్ దాడిలో గాయపడి ఐరాస పాఠశాలలో చిక్కుకున్నాడు. ప్రజలు అబుదాకాను రక్షించి చికిత్స కోసం తీసుకెళ్లడానికి ప్రయత్నించినప్పుడు వారిని కూడా కాల్చారు. అతను చాలా గంటల తర్వాత ఆ గాయాలతో మరణించాడు. హ్యూమన్ రైట్స్ వాచ్, ఇతర సమూహాలు దక్షిణ లెబనాన్‌లో రాయిటర్స్ జర్నలిస్టు ఇస్సామ్ అబ్దల్లాను హతమార్చిన, మరో ఆరుగురిని గాయపరిచిన ఇజ్రాయెల్ దళాల దాడి బహుశా పౌరులపై చేసిన ఉద్దేశపూర్వక దాడి అని పేర్కొన్నారు. అయితే, జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకొంటున్నట్లు వస్తున్న ఆరోపణలను ఇజ్రాయెల్ ఖండించింది. తాము హమాస్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడులు జరుపుతున్నట్లు పేర్కొంటున్నారు. జర్నలిస్టుల ప్రాణనష్టం కేవలం నెల రోజుల యుద్ధంలో మాత్రమే అంత భారీ సంఖ్యలో వుండటం ఆందోళన కలిగిస్తోంది. గాజాలోని సాధారణ ప్రజలను కాపాడేందుకు పోరాడుతున్న వారంతా అందుకోసం జర్నలిస్టులు చెల్లిస్తున్న భారీ మూల్యాన్ని గుర్తెరగాలి. పైగా ఇజ్రాయెల్ సైన్యం జర్నలిస్టులు, వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని సాగిస్తున్న ప్రత్యేక దాడులపట్ల సిపిజె మరింతగా ఆందోళన వ్యక్తం చేస్తున్నది. కనీసం ఒక సందర్భంలో ఎటువంటి ఘర్షణలు జరగని ప్రదేశంలో స్పష్టంగా మీడియా గుర్తింపు వస్త్రాలు ధరించిన ఓ జర్నలిస్ట్ హత్యకు గురవడాన్ని ప్రపంచం గుర్తించింది. కనీసం మరో రెండు ఇతర సందర్భాల్లో తమ కుటుంబ సభ్యులు హత్యలకు గురవడానికి ముందు ఇజ్రాయెల్ అధికారులు ఆ దేశ సైనికాధికారుల నుండి బెదిరింపులు అందుకున్నారు. గతంలో జరిగిన ఘర్షణల్లో జర్నలిస్టులు, మీడియా కార్యకర్తల హత్యలతో పోల్చితే ఈ యుద్ధాన్ని కవర్ చేస్తున్న జర్నలిస్టుల ప్రమాదకర పరిస్థితులు పోల్చలేనంతగా వుందని చెప్పవచ్చు. 'ఇజ్రాయెల్- గాజా యుద్ధంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను ఈ గణాంకాలు స్పష్టంగా చూపిస్తున్నాయి' అని సిపిజె మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ షెరీఫ్ మన్సూర్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్ సైన్యం 10 వారాలలో ఎక్కువ మంది జర్నలిస్టులను చంపింది. ప్రపంచంలో మరే ఇతర సైన్యం, దేశం కూడా ఏ ఒక్క సంవత్సరంలోనైనా అంత మందిని చంపిన ఘటనలు లేవు. ఇటువంటి ప్రమాదకర వాతావరణంలో యుద్ధానికి సంబంధించిన వార్త కథనాలను అందించడం జర్నలిస్టులకు కత్తిమీద సాముగా వుంది' అని స్పష్టం అవుతున్నది. ఈ విషయంలో ఇరాక్ మాత్రమే కొంత మేరకు గాజాకు దగ్గరగా వుందని చెప్పవచ్చు. 2006 లో ఆ దేశంలో 56 మంది జర్నలిస్టులు హత్యలకు గురయ్యారు. తమ వృత్తికి సంబంధించి మరో 48 మంది మరణించారు. అయితే మరో ఎనిమిది మరణాలలో పరిస్థితులను సిపిజె నిర్ధారించలేక పోయింది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లో 2009లో 33 మంది జర్నలిస్టులు, మీడియా ఉద్యోగులు ఒకే మారణకాండలో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత సిరియాలో 2018లో 32 మంది, అఫ్ఘానిస్తాన్‌లో 2018లో 15 మంది, ఉక్రెయిన్‌లో 2022లో 13 మంది, సోమాలియాలో 2012లో 12 మంది జర్నలిస్టులు అత్యధికంగా మృతి చెందినట్లు నమోదయింది. తమ విధి నిర్వహణలో జర్నలిస్టుల ప్రాణాలకు గాజాలో రక్షణ కల్పించేందుకు అంతర్జాతీయ సమాజం ఇప్పటికైనా తమవంతు కృషి చేయాలి. గాజాకు మానవతా సహాయం, ప్రాథమిక సామాగ్రితో పాటు గాజా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని జర్నలిస్టులకు హెల్మెట్‌లు, ఫ్లాక్ జాకెట్‌ల వంటి వ్యక్తిగత రక్షణ పరికరాలను సురక్షితంగా అందించడానికి తక్షణ ఏర్పాట్లు కావించాలి. మీడియా గుర్తింపు, పత్రికా చిహ్నాలు గౌరవించబడే విధంగా అన్ని పార్టీలు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని అనుసరించే విధంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకోకుండా లేదా హాని చేయవద్దని సంయమనం పాటించే విధంగా సంబంధిస్తులపై అంతర్జాతీయంగా వొత్తిడి తీసుకు రావాలి. ప్రస్తుతం అంతర్జాతీయ వార్తా సంస్థలకు గాజాలో ప్రవేశానికి, ప్రవేశించినా తమ వార్తా కథనాలను పంపేందుకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో లేకుండా కమ్యూనికేషన్ బ్లాక్ అవుట్‌లను పాటిస్తున్నారు.

# సంక్షేమ వసతి గృహాలా....

# సమస్యల నిలయాలా...?

- పర్యవేక్షణ అదికారుల వైఫల్యాలా ....?
- సంక్షేమ శాఖ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం...!
- విద్యార్థులు పక్కదారి పడుతున్న పట్టించుకొని వైనం
- విద్యాసంవత్సరము లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యలా...హత్య లా....?
- లైనువాడ లో ఉన్న పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కు మాత్రమే డిడి
- బయోమెట్రిక్ రిపోర్ట్ ప్రత్యేక అనుమతి ఉన్నదా
- డి.డి, ఏ ఎస్ డబ్ల్యు ఓ లోల పర్యవేక్షణా లోపమే కారణమని పలువురు విద్యావేత్తల ఆరోపణలు
- సిఎం గ్రీవెన్స్ లోనైనా సమస్య పరిష్కారమైన అవుతుందని విద్యార్థుల ముందడుగు..



నల్లగొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలలో విద్యా వ్యవస్థకు పెద్ద పీట వేస్తున్న నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడము ప్రజలలో ప్రభుత్వాలపై నమ్మకాలు పోతున్నాయని చెప్పడానికి చాలా కారణాలు ఉన్నాయని చెప్పవచ్చు. దానిలో ఒకటి సంక్షేమ వసతి గృహాలు సమస్యల నిలయాలగా మారుతున్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఏ అధికారి చేయాల్సిన పనులు ఆ అధికారి చేయకపోవడం వల్ల సామాన్య ప్రజలు బలవుతున్నారు. దానికి ఒక నిదర్శనమే నల్లగొండ జిల్లా కేంద్రంలోని శనివారం చోటు చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్ చదువుతు జిల్లా కేంద్రంలోనే ఉన్న లైన్ వాడ ప్రాంతంలో గల ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ లో ఉంటున్న తిరుమలగిరి సాగర్, కొంపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. విద్యార్థి ప్రాణాలకు మీదకు తీసుకు వచ్చింది ప్రేమ వ్యవహారమే అని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఈ విషయానికి సంబంధించి పూర్తి బాధ్యత సంక్షేమ శాఖ అధికారులదేనని ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థి ప్రేమ వ్యవహారం తెలిసినా కూడా హాస్టల్ వార్డెన్, ఆపై అధికారులు తమకేమీ పట్టినట్టు వ్యవహరించారని తెలిసింది. ప్రవర్తన మార్చుకోవాలని కనీసం విద్యార్థికి చెప్పలేదని, విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించలేదని సమాచారం. వార్డెన్ ఉన్నది దేనికి ఒక్క వార్డెన్ కు నాలుగు హాస్టల ఇన్చార్జిలు అవసరమా... విద్యార్థుల ప్రాణాలు పోతుంటే వారికి బాధ్యత ఇచ్చేది ఎందుకు? ఏఎస్ డబ్ల్యూ ఓ, డిడి, జిల్లా కలెక్టర్ ఏం చేస్తున్నట్లు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థి ప్రాణాలను బలి కొన్నది కేవలం అధికారుల బాధ్యతరాహిత్యం తప్ప మరొకటి కాదని నొక్కి చెప్తున్నారు. వార్డెన్, ఎ ఎస్ డబ్ల్యు ఓ, పర్యవేక్షణ లోపం వల్ల జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన విద్యార్థులు సినిమాలు, షికారులు అంటూ విచ్చలవిడిగా తిరుగుతుండడమే కాకుండా మద్యానికి బానిసవుతున్న సంఘటన వెలుగులోకి వచ్చాయి. కానీ ఉన్నతాధికారుల దృష్టికి రాలేకపోతున్నాయి. అందులో భాగంగా ఓ విద్యార్థి ప్రేమవ్యహారం వల్ల తన ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకునే తల్లిదండ్రుల ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయి. పై చదువుల కోసం దూర ప్రాంతాలకు పంపిస్తే ప్రయోజకుడై తిరిగి వస్తాడని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న తల్లిదండ్రులకు అధికారులు మాత్రం కడుపుకోతనే మిగులుస్తున్నారు. విద్యార్థుల శవాన్ని తిరిగి అప్పగించడం అత్యంత బాధాకరం. అది కూడా చనిపోయిన తర్వాత పోస్టుమార్టం చేసిన శవాన్ని తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారు. ఇలాగే ఈ విద్యా సంవత్సరములో ప్రారంభములో ఇద్దరు విద్యార్థులు పురుగుల మందు తాగి ఆత్మ హత్యా చేసుకున్నారు. నేటికీ ఆ హాస్టల్ వార్డన్ లలో ఎలాంటి మార్పులు రాలేదు. అలాంటి ఘనులు హాస్టల్ వార్డెన్ లు గా నల్లగొండ జిల్లాలో కొనసాగడం గమనార్హం. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం వేలకోట్ల రూపాయలను ఖర్చు పెడుతూ ఉంది. అధికారులు మాత్రం బాధ్యతారహిత్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థులకు నష్టాన్ని చేకూర్చున్నారు. వారి ప్రాణాలను బలి కొంటున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా హిస్టారితిగా వ్యవహరించడం వల్ల విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. నల్లగొండ జిల్లాలోమొత్తం 61 సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లు ఉన్నాయి. అందులో46 ప్రీమెటిక్,15 పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లు ఉన్నాయి. వీటన్నింటిలో సుమారు నాలుగు వేలకు పైగా విద్యార్థులు వసతి



పొందుతున్నారు. సంక్షేమ శాఖ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు పక్కదారి పడుతున్న పట్టించుకొని వైనం జిల్లావ్యాప్తంగా ఉన్న ఈ హాస్టల్ల నిర్వహణలో వార్డెన్లు స్థానికంగా ఉండకపోవడమే కాకుండా విధులను గాలికి వదిలేస్తున్నారు. వారు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో ఎవరికీ తెలియని పరిస్థితి. వార్డెన్లపై ఏఎస్డబ్ల్యు ఓ పర్యవేక్షణ ఉండాలి. వారి పర్యవేక్షణ ఎక్కడ కనిపించిన దాఖనాలు లేవు. నల్లగొండ జిల్లాలో ముగ్గురు ఏఎస్డబ్ల్యూఓ లు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నారు. ప్రతి ఏఎస్డబ్ల్యూ ఓ తన పరిధిలో ఉన్న ప్రతి హాస్టల్ ను నెలలో రెండుసార్లు తనిఖీ చేసి సంక్షేమ శాఖ జిల్లా అధికారికి నివేదికను అందించాలి. ఇక సంక్షేమ శాఖ అధికారి జిల్లాలో ఉన్న ప్రతి హాస్టల్ ను నెలలో ఒక్కసారైనా విధిగా తనిఖీ చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ సైతం సంక్షేమ హాస్టలను తనిఖీ చేయాలి. ఈ మధ్యకాలంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఏ హాస్టల్ ను కూడా అతనికి చేసిన దాఖలాలు లేవు. గతంలో పనిచేసిన కొంతమంది కలెక్టర్లు హాస్టలను తనిఖీ చేసి విద్యార్థుల బాగోగులను తెలుసుకోవడమే కాకుండా రాత్రి బస చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ప్రస్తుతం మాత్రం తనిఖీలు ఎక్కడా కూడా జరగడం లేదు. నల్లగొండ జిల్లాకు సంబంధించి జిల్లాలో ఉన్న 61 హాస్టలను గత ఐదు నెలలుగా ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు తనిఖీ చేయలేదని సంబంధిత అధికారులే చెప్పడం విశేషం. అతి ఎక్కువ వేతనాలను తీసుకుంటూ కేవలం వేతనాలకే కక్కుర్తి పడి విద్యార్థుల బాగోగులు చూసుకొనటంలో విఫలం అవుతున్నారు. దానికి నిదర్శనమే నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకున్న సంఘటన. మరి ఇలాంటి సంఘటనలకు ఉన్నతాధికారులు ఎలాంటి పరిష్కారం చూపిస్తారో, విద్యార్థులకు ఎలాంటి వసతులు కల్పిస్తారో.. సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించి విద్యార్థులపై దృష్టి సారిస్తారా లేదా అనేది వేచి చూడాలి. నల్లగొండ పట్టణములో ఉన్న అన్నీ హాస్టల్ కు బయోమెట్రిక్ తీసుకోవాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి, కానీ ఈ ఒక్క హాస్టల్ (బి)కు బయోమెట్రిక్ మినహాయింపు కు అనుమతి డిడి గారు ఇచ్చారా అని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని సంక్షేమ శాఖ హాస్టల్ లో బయోమెట్రిక్ అమలు జరుగుతుంది. అయితే లైన్ వాడలోని బాలుర కళాశాల హాస్టల్ లో గత రెండు సంవత్సరాలకు పైగా బయోమెట్రిక్ పనిచేయకపోవడం విశేషం. ఉదయం, సాయంత్రం ఉండాల్సిన వాచ్ మెన్ కూడా ఇక్కడ కనిపించరు. ఇదే విషయాన్ని అనేకమార్లు సంబంధిత అధికారులు వార్డెన్ ను అడగగా రిపేరు చేపిస్తామని చెప్పిందే తప్ప బాగు చేయించలేదని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికీ పనిచేయకుండానే ఆ బయోమెట్రిక్ మిగిలిపోయింది. వాస్తవానికి బయోమెట్రిక్ పనిచేసి ఉంటే విద్యార్థి ఏ సమయానికి హాస్టల్ కి వచ్చాడు.. అనే విషయం తెలిసి ఉండేది. అయితే ఇంకొక విషయం ఏంటంటే గత కొంత కాలం క్రితమే ప్రతి హాస్టల్ లో వాచ్మెన్ లను నియమించినట్లు సంబంధించి అధికారులు పేర్కొంటున్నారు. కానీ ఇక్కడ మాత్రం వాచ్మెన్ లేకపోవడం గమనార్హం. కొసమెరుపు ఏమిటంటే ఈ వార్డన్ కి ఆరోగ్య సమస్య ఉన్నదని వాస్తవము. అయిన ఈ వార్డెన్ కి ప్రస్తుతము 3 హాస్టల్ లు ఉన్నాయి. ఈ వార్డెన్ పర్యవేక్షణ లోపము వలన ఎలాంటి సంఘటనలు జరుగుతున్నా అదనంగా మరొక హాస్టల్ కు బాధ్యతలు అప్పగించడం ఈ శాఖా ఉన్నత అదికారుల పనితనం అందరికీ అర్థమైతుంది.

## క్రీస్తు పుట్టుక గుర్తుగా క్రిస్మస్ పండుగ





పెబ్బేరు, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): సమస్త ప్రజలందరి కొరకు కరుణామయుడు, లోక రక్షకుడు, ఏసుక్రీస్తు ప్రభువు, భూలోకానికి వచ్చాడని, ప్రజల పాపాలను తొలగించాడని, దైవ సేవకులు పాస్టర్ ఇమ్మానియేల్ అన్నారు. సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని మన్నా ప్రార్థన మందిరంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆట పాటలు, శాంతా క్లాస్ వేశాధరనలతోపాటు, కీర్తనలు పాడుతూ పరిశుద్ధాత్మ దేవుని బైబిలు వాక్యానుసారం ఆరాధించారు. ఆరాధన అనంతరం పాస్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ప్రజలను పాపము నుండి విముక్తి చేయడానికి తండ్రి కుమార పరిశుద్ధాత్మ దేవుడు మనుషుల రూపంలో భూమి మీదకు వచ్చాడని కన్యక మరియ గర్భంలో పరిశుద్ధాత్ముడుగా జన్మించి ప్రజల పాపాల నిమిత్తం కల్వరి సిలువలో భలియాగ మైనాడని క్రీస్తు పుట్టుక గుర్తుగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని బైబిల్ వాక్యానుసారం తెలియజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఏబీజ సత్యం, సాగర్, పాస్టర్ ఇమ్మానులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ శాంతి సమాధానం కలిగి అన్నదమ్ముల వలె ఐక్యమత్యత కలిగి ఉండాలని క్రీస్తు ప్రేమను పోలి నడుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధ్యక్షులు అఫ్రోజ్ ఆధ్వర్యంలో మన్న ప్రార్థన మందిరంలో క్రైస్తవ సోదరీ సోదరులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీమణులు అనితమ్మ, రిబుకమ్మ, జములమ్మ, సువార్త, మెర్లిన్, రాణి, మార్తమ్మ, మరియమ్మ, జోసెఫ్, నరేష్, వసంత్, రాము, కొండన్న, సుధాకర్, జయరాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జాల ఆగాపే చర్చిలో క్రిస్మస్ వేడుకలు

రాజాపేట, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, జాల గ్రామంలో అగాపే చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ శాంతి, సౌభాగ్యం కోసం ఏసుప్రభు త్యాగమూర్తి ప్రపంచానికి వెలుగునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, మల్లారెడ్డి, చెవిటి జాన్, చెవిటి బాబు, చెవిటి ప్రభాకర్, ప్రవీణ్, కున్యాల వెంకటమ్మ, రామ్ రెడ్డి, పాల్గొని చర్చిలో ప్రార్థన చేసినారు.




## పని కోసం బయటకు వెళ్లిన యువతి అదృశ్యం



జవహర్ నగర్, డిసెంబరు 25 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక యువతి పనికోసం ఇంటి నుంచి బయటకు వెళ్లి యువతి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం మార్కెట్ లైన్ లో నివాసం ఉంటున్న సాదుల తిరుపతమ్మ భర్త సురేష్ కుమార్తె తులసి(18) ఓ ప్రైవేట్ సూపర్ మార్కెట్లో పనిచేస్తుంది, ఈనెల 24వ తేదీన పని కోసం అని బయటికి వెళ్లిన తులసి ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదు, తులసి పనిచేసే చోటికి వెళ్లి అడగగా ఆమె గత 3 పని దినాలుగా రావడంలేదని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల ఇళ్లల్లో వెతికారు అయిన ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు



యాదగిరిగుట్ట, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సోమవారం ఆలేరు బార్ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పెంట రమేష్ తో పాటు ఇతర న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**– సీయోను సువార్త సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**






రామన్నపేట, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): సీయోను సువార్త సంఘము రామన్నపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. దేవుడు మానవుడిగా జన్మించి సమస్త మానవాళికి రక్షణను అందించడమే యేసు క్రీస్తు జన్మ ఉద్దేశమని ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో స్థానిక సంఘ కాపరి రెవరెండ్ రేపాల ప్రకాష్ గుప్తా అందించారు. ఈ వేడుకలలో సంఘ పెద్దలు మేరీ జాన్, స్తోత్రమ్మ, అధ్యక్షులు ప్రభు వర కుమార్, కార్యదర్శి జేఎస్ మార్టిన్, కోశాధికారి అబ్రహం కుమార్, కమిటీ వారు హిజ్కియా, కృష్ణమూర్తి, బి.డేవిడ్, ఎస్.ప్రతాప్ కుమార్, ఎస్.ప్రేమ్ కుమార్, ఏ వరప్రసాద్, సిల్వకుమార్, ప్రసన్న కుమార్, ప్రవీణ్ కుమార్, పూరెశేఖర్, తెల్ల ప్రసాద్, సువర్ణ వాణి, మరియమ్మ, జానకమ్మ, సుజాత, నిర్మల, మొదలగువారు మరియు క్రైస్తవ సహోదరీ, సహోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు జీవితం మనందరికీ ఆదర్శనీయం

**– హైజాక్ అబ్రహం, కొడారి వెంకటేష్**





భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): ప్రేమ, కరుణ, క్షమా గుణాలను తన జీవిత సందేశంగా మానవాళికి సేవలు అందించిన ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని ఫాదర్ హైజాక్ అబ్రహం, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ లు అన్నారు. సోమవారం వంగపల్లి గాస్పల్ చర్చి లో ఏసుక్రీస్తు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి అభిమానులను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన పర్వదినాన్ని క్రిస్మస్ గా మనమందరం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏసు క్రీస్తు భోదించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయమని, ప్రతి మనిషికి ఎంతో కొంత పరోపకార గుణం ఉండాలని క్రైస్తవం బోధిస్తుందని వారు తెలిపారు. ఈ క్రిస్మస్ పర్వదినాన దేశంలోని ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో, ఆరోగ్యంగా ఉండాలని వారు కోరుతూ ప్రార్థనలు చేసారు. భారత పౌరులందరికీ ఏసు క్రీస్తు జయంతి మరియు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రార్థనలు, బైబిల్ పఠనం, ఏసు క్రీస్తు భోదించిన కీర్తనలు పాడారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ గాస్పల్ చర్చి బాధ్యులు ఇంజ పద్మ స్టీఫెన్, ఇంజ సోని, ఫాదర్ వద్దిగళ్ళ దాసు, ఏసు క్రీస్తు అభిమానులు ఫౌల్, ప్రేమ్, విజయ, సునంద, డానియల్, సాల్మన్, డి.నర్సింహ, జే. అయిలయ్య, ఎం.ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మతాలకి అతీతంగా ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు



పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): ఏసుక్రీస్తు జన్మదిన పర్వదిన సందర్భంగా హస్నాబాద్ గ్రామంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హస్నాబాద్ గ్రామానికి చెందిన యడవల్లి మత్తయ్య( మల్లయ్య) కుమారుడు యడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఏసుప్రభు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా యడవల్లి నాగరాజు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే సంతోషకమైన పండుగ అని, తాను కూడా చిన్నప్పుడు క్రిస్మస్ ట్రీని ఎంతో అందంగా అలంకరించే వాళ్ళమని అన్నారు. క్రీస్తు అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు. క్రైస్తవులంతా సంతోషించారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా ఆయన ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను అందజేసి, క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవల్లి ఉప్పమ్మ (మల్లయ్య)ఏడవల్లి నాగరాజు, తప్పెట్ల లింగన్న, బొబ్బిలి వెంకన్న శైలెజ, కోటకడి ఉమా నరేష్, తప్పెట్లా ఎంకన్న, మాగి రాణి, సంజీ సంకరా, బోయిన రవి, సుజాతా, సంకర బోయిన హుసేన్ పుష్ప, ముసుగుంపుల ఏళ్ళయ రవాణా, బాణాల కృష్ణా నాగమ్మ, పిల్లలు వివిధ మతాల ప్రజలు పాల్గొన్నారు,

# కాల్వపల్లిలోఘనంగా క్రిస్మస్ వేడుకలకు హాజరైన పలువురు నాయకులు



రాజాపేట, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): డిసెంబరు 25క్రిస్టమస్ పండగ పురస్కరించుకొని రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఐఎన్టిసి- 327 భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇంజ మహేష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, క్రిస్టమస్ బంధువులకు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బుడిగే పెంటయ్య గౌడ్, కరాటే బాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఇంజ నరేష్, చర్చ్ పాస్టర్, ఇంజ స్టీవెన్, కాంగ్రెస్ మండల నాయకులు, రాంగోళ్ల శ్రీనివాస్, పి.సమ్మయ్య, కోయ బాలరాజ్, కాల్వపల్లి క్రైస్తవ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# శ్రీ,రామ అక్షింతల స్వాగత శోభాయాత్రను ప్రారంభించిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): యాదాద్రి పట్టణ కేంద్రంలో అయోధ్య శ్రీరామ అక్షింతల స్వాగత శోభాయాత్ర ను సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సంధర్భంగా కొబ్బరికాయకొట్టి జెండా ఊపి ఈ శోభాయత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# 'ఉక్కు' ప్రజా గర్జనతో కనువిప్పు కలిగిస్తాం

ఉక్కునగరం (విశాఖపట్నం) :ఉక్కు నగరంలోని తృష్ణా మైదానంలో జనవరి 27న జరిగే ఉక్కు ప్రజా గర్జన సభను విజయవంతం చేయడం ద్వారా మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన దీక్షలు 687వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎంఎంఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు జె రామకృష్ణ, జె అయోధ్యరామ్, వరసాల శ్రీనివాసరావు, డివిఆర్ రెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రజల సంపదని, దీనిని కార్పొరేట్లకు కట్టబెడితే సహించేది లేదని హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, కార్మిక వర్గాన్ని సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకుందన్నారు. ఉక్కు ప్రజా గర్జన సభలో అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నేతలు పాల్గననున్నట్లు తెలిపారు. దీక్షల్లో కార్మిక నేతలు డి దేముడు, జి ఆనంద్, గుమ్మడి నరేంద్ర కుమార్, పిట్టా రెడ్డి పాల్గొన్నారు.

# మారని గీతా కార్మికులు బతుకులు

**– తాడి చెట్టు పైనుండి పడి మాటూరి రమేష్ గౌడ్ మృతి**
**– గౌడులు ఇలా చవాల్సిందేనా....?**
**– గాలికొదిలేసిన సేఫ్టీ మోకుల కథ...!**
**– దిగ్బ్రాంది వ్యక్తం చేసిన గౌడ సేనా జాతీయ అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్**
**– గౌడన్నల బతుకులపై నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
**– మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి**



మృతి చెందిన గీతా కార్మికుడు మాటూరి రమేష్ గౌడ్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): గీతా కార్మికుల బతుకులలో మార్పు లేదని, తాడి చెట్టు పైనుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే రఘునాథ్ పల్లి మండలం, బాలాజీపేట గ్రామానికి చెందిన మాటూరి రమేష్ గౌడ్ (42) అనే గీతా కార్మికుడు కుల వృత్తి లో భాగంగా రోజు వారిగానే సోమవారం సాయంత్రం ప్రమాద వశాత్తూ తాడి చెట్టు మీద నుండి కింద పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గౌడ సేనా జాతీయ అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ తీవ్ర ద్రిగ్బాంది వ్యక్తం చేశారు. గౌడుల చావులకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎప్పటికీ గౌడులు ఇలా చావల్సిందెనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ఇకనైనా నూతన ప్రభుత్వం గౌడన్నల బతుకుల గురించి అలోచించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబాన్నీ ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు ఆలస్య చేయకుండా ప్రభుత్వం నుండి రావాల్సిన ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



దిబ్బంది వ్యక్తం చేసిన పరిటాల రవి కుమార్ గౌడ్

# డాక్టర్ నాయనంపల్లి శ్రీనివాస్ కి ఉత్తమ్ భారత్ పురస్కార్ అవార్డ్ ప్రదానం




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): యునైటెడ్ నేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ ఎఫైర్ (యుఎన్ – దెస)లో ప్రత్యేక హెూదా కలిగిన అంతర్జాతీయ సంస్థ జి హెచ్ఆర్టి ఇండియా ద్వారా ఈ సంవత్సరం అందించబడిన ఉత్తమ్ భారత్ పురస్కారం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం,రిక్ ఆడిటోరియం (జైపూర్) గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ జి హెచ్ ఆర్ టి ఇండియా వారు జైపూర్ లోని రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్ లో జరిగిన ఆవార్డు ల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రము నుండి రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం లోని ఆరుట్ల గ్రామవాసి డాక్టర్ శ్రీనివాస్ నాయనంపల్లి కి ఎమర్జింగ్ సోషల్ వర్కర్ ఆఫ్ ద ఇయర్ క్యాటగిరి లో ఉత్తమ్ భారత్ పురస్కార్ 2023 ఆవార్డ్ ను స్పెషల్ గెస్ట్ రామ్ సహాయ్ వర్మ ఎమ్మెల్యే న్యూహాయ్ పీప్లూ రాజస్తాన్, హెూనర్ ఆఫ్ గెస్ట్ డాక్టర్ సంకేత్ ఖర్పూడే మెంబర్ మినిస్ట్రీ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా,డాక్టర్ అభయ్ కుమార్ వైస్ ఛాన్స్ లర్ ప్రతాప్ యూనివర్సిటీ రాజస్థాన్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఇండియా వారి ఇంటర్ నేషనల్ మెంబర్షిప్ ని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఇండియా ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ హెచ్ ఆర్ రెహ్మాన్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. డాక్టర్ శ్రీనివాస్ గత 10 సంవత్సరముల నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 2023 ఫిబ్రవరి లో డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఇంకా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రత్న అవార్డు, రాష్ట్రీయ ప్రతిష్టా పురస్కారం, అలా అనేక సంస్థ ల ద్వారా అవార్డు లు అందుకున్నారు. ఎల్ హెచ్ ఆర్ పి సి ఐ ఎల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గా సేవలు అందించారు. జిఎస్టి గౌడ సంఘం తెలంగాణ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ప్రస్తుతం సేవలు అందిస్తున్నారు.

# దేవాలయ గాలి గోపుగోపురం ప్రారంభం

**– అండర్ పాస్ కు విషయం పై వినతి పత్రం**
**– క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి**





దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): దేవరకద్ర నియోజకవర్గం, చిన్నరాజమూర్ లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ గాలి గోపుగోపురం ప్రారంభ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి హాజరైనారు. అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం ఈవో శాలువతో సన్మానించారు, ఈ సందర్భంగా ఈవో తో ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించి, కోనేరును దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ రెడ్డి పరిశీలించారు. అంతకుముందు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి ని కలిసి దేవరకద్ర లో పలు సమస్యలపై మరియు అండర్ పాస్ కు సంబంధించిన విషయం పై చర్చించి, వినతి పత్రం అందజేసిన దేవరకద్ర పట్టణ వాసులు మరియు వ్యాపారస్తులు, అనంతరం బస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి , తదితర నాయకులు.కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా హెబ్రోన్ చర్చ్, యం.బి సీయోను చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, పలువురి కాంగ్రెస్ నాయకుల నివాసాలలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి ఆతిథ్యం వహించారు.

# రైతులపై వరికోత భారం

ఇచ్ఛాపురం :రైతులకు వరి పంట నూర్పిడి ఖర్చు తడిసిమోపెడ వుతోంది. కోత యంత్రాలపై రోజురోజుకూ పెరుగుతున్న అద్దెలు మోయలేని భారంగా మారుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా యంత్ర యజమానులు గంటకు రూ.3,500పైగా వసూలు చేస్తున్నారు. రైతులు తమ బాధ ఎవరికీ చెప్పుకోలేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 5.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. మూడు వారాలుగా పలు మండలాల్లో కోతలు చేపడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరికోత యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో కోతలు ఆలస్యమవుతున్నాయి. ప్రభుత్వం కస్టమ్ హైరింగ్ సెంటర్లకు హార్వేస్టరు యంత్రాలు సరఫరా చేయలేదు. దీంతో ఇతర జిల్లాలు, ఒడిశా నుంచి వరి కోత యంత్రాలను దళారుల ద్వారా ఇక్కడికి తెచ్చి కోతలు చేపడుతున్నారు. గత ఏడాది కన్నా ధరలు భారీగా పెంచి రైతులపై అదనపు భారం మోపుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం. రాజేంద్ర ప్రసాద్ ను సన్మానించిన న్యాయవాది గోవిందు



పెబ్బేరు, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జడ్పిటిసి ఏం. రాజేందర్ ప్రసాద్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది గోవిందు శ్రీరంగాపురంలో సన్మానం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం తో పాటు వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని టి.మెగారెడ్డిని అత్యధిక మెజార్టీ ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అభినందిస్తూ సన్మానం చేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేయాలని గోవిందు కోరారు, సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): యాదగిరిపల్లి లో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో ఆదివారం ఆలేరు శాసనసభ్యుల, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కనుగు బాలరాజు గౌడ్, 8వవార్డ్ కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ బిక్షపతి, బరిగె రామచందర్, ఆకుల గణేష్, బూడిద మధు, బండి అశోక్,బుగ్గ ఆంజనేయులు, ములుగు శ్రీరాములు ,తదితరులు పాల్గొని క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేశారు.

## వాజ్ పేయ్ జయంతి వేడుకలు



రాజాపేట, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 99 వ జయంతి సందర్భంగా సోమవారం రాజపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం ఆసుపత్రులలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, జిల్లా ఓబీసీ మోర్చా చలమలపల్లి లక్ష్మణ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీను నాయక్, దాచేపల్లి శ్రీనివాస్, బూర్గు శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వినోద్, దిడ్డి సత్యనారాయణ, జన్నే సిద్ధులు, శంకర్, మధు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి వెంకయ్యను పరామర్శించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది, కదలలేని స్థితిలో ఉన్న విలేకరి వడ్డేబోయిన వెంకయ్యను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. విలేకరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, మలోజు భీష్మ చారి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జన్మదిన వేడుకలు



పెబ్బేరు, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): బిజెపి వ్యవస్థాపకులు, కవి, రచయిత, గొప్ప వ్యక్త, తెలుగు మూలాలున్న, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజపేయి జన్మదిన వేడుకల్లో పెబ్బేరు బిజెపి రూరల్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ పెబ్బేరు బిజెపి మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్, మండల కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు మురళీధర చారి బూత్ అధ్యక్షులు గోవింద నాయుడు, రాములు, పూలమాలను వేసి ఆయనకు నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి పాలనలో అవినీతి లేనటువంటి సుపరిపాలన అందించడం జరిగిందన్నారు. దేశంలో అంత్యోదయ చిట్టచివరి పేదలకు కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే ఆయన ఆశయాలను ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెరవేర్చారని అటల్ బీహార్ వాజపేయి ని ఆదర్శంగా తీసుకుంటూ ఈరోజు భారతదేశం అని ప్రపంచ దేశంలో అగ్ర దేశం గా నిలపడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని వారన్నారు. కరోనా మొదటి విడత నుండి ఇప్పటి వరకు దేశంలో ప్రతి పేద కుటుంబాలకు ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందని వారన్నారు.

## అనారోగ్యంతో మరణించిన మచ్చ అంజయ్య మృతి

**– ఆయన కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**

**– మామిడి వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా నాయకులు**



వలిగొండ, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): మచ్చ అంజయ్య చిన్ననాటి నుంచి చెప్పులు కుట్టుకుంటూ గ్రామానికి అనేక సేవలందించి అనారోగ్యంతో మరణించిన మచ్చ అంజయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా అందించి ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని మామిడి వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంజయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మాట్లాడుతూ, అనారోగ్యం కారణంతో మరణించడం ద్వారా కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని వెంటనే ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు మొగిలిపాక జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగిలిపాక పాపయ్య, మొగిలి పాక నరసింహ, కుమారుడు మచ్చ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూశాఖకు అక్రమ ఇసుక రవాణదారుల జులక్

**– సిబ్బంది ముందే..ఇసుక ఖాళీ చేసి ట్రాక్టర్ తరలిచుకుపోయారు**

**– రెవెన్యూశాఖాధికారులు వివక్ష చూపుతున్నారని పలువురి అవేదన**



బెజ్జంకి: మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులోని మోయ తుమ్మెద వాగులో రెవెన్యూశాఖ అధికారులకు అక్రమ ఇసుక రవాణదారులకు జులక్ ఇచ్చారు. దీంతో రవాణదారుల ఆగడాలకు రెవెన్యూ శాఖాధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి.

ఇసుక రవాణదారులు తహసిల్దార్ హెచ్చరికలను పట్టించుకోకుడా ఇష్టారాజ్యాంగ ఇసుకను తొడేసుకుంటూ తరలించడం పై గ్రామంలో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత రెండ్రోజుల క్రితం ఆర్ఐ సుహసిని అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని జరిమాన విధించారు. దీంతో అనుమతుల్లేకుండా వాగులోకి వాహనాలు ప్రవేశించవద్దని తహసిల్దార్ హెచ్చరికలు చేశారు. హెచ్చరికలను పట్టించుకోకుండా యథావిధిగా వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణదారులు తరలిస్తూనే ఉన్నారు. తహసిల్దార్ వాగులో అక్రమ ఇసుక తరలిస్తున్న వాహనాలను చట్టపరమైన చర్యల నిమిత్తం పట్టుకురావాలని జూనియర్ అసిస్టెంట్ సంతోష్ ను అదేశిచారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని సంతోష్ పట్టుకుని తహసిల్ కు తరలిస్తున్న క్రమంలో డ్రైవర్ వాహనంలోని ఇసుక రోడ్డుపై ఖాళీ చేసి ట్రాక్టర్ ను తరలించుకు పోవడం దోపిడికి నిదర్శనంగా నిలిచింది. జూనియర్ అసిస్టెంట్ తహసిల్దారుకు పోన్ ద్వార జరిగిన సంఘటనపై సమచారం అందించి చేసేదేమిలేక వెనుదిరిగాడు. రెవెన్యూశాఖ అధికారులు విధుల నిర్వహణలో అలసత్వం వహించడం వల్లనే అక్రమ ఇసుక రవాణ దారులు జులకిచ్చారనే విమర్శలు గ్రామంలో వినిపించాయి.

ఇప్పటికైనా రెవెన్యూశాఖ అధికారులు కొంతమంది రవాణదారులపై వివక్ష చూపకుండా సమన్యాయంగా విధులు నిర్వర్తించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రామన్నపేట, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతోపాటు ఎన్నారం, కక్కిరేణి, సూరారం, పల్లివాడ చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. ఎన్నారం బేతస్థ గాస్పల్ మినిస్ట్రీ చర్చి ఫాస్టర్ వల్లురి జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో పేద క్రైస్తవ మహిళలకు బట్టలు పంపిణీ చేశారు. ఆయా చర్చిలలో జేఎస్ మార్టిన్, అబ్రహం కుమార్, స్తోత్రమ్మ, నసనెలు, మచ్చగిరి, దానియల్, మేడి గణేశ్, చిట్టిమల్ల రాంబాబు, ముత్తయ్య,బాజా శియకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ గౌతమ్ పొట్రు



**– స్వాగతం పలికిన జిల్లా అధికారులు**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా గౌతమ్ పొట్రు సోమవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.50 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టర్ కు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.

## దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతే

**– మనువాదం ఆశాస్త్రీయమైనది**

**– ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివారితోనే దేశానికి ప్రమాదం – రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(తీన్మార్ న్యూస్): సామాజిక ప్రజాసంఘాల నేతలు ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైనది మనుధర్మ శాస్త్రమేనని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ఆశాస్త్రీయమైన మనుస్మృతిపై మండిపడ్డారు. ఆశాస్త్రీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలని, ఈ దేశ బహుజన సామాజిక వాదులంతా మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది మంది దళిత బహుజనలతో కలిసి దగ్ధం చేశారని, అదే సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సామాజిక ప్రజా సంఘాల (కెవిపిఎస్, తెలంగాణ విద్యావంతుల వేదిక, ఎంఎస్పీ, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం,ప్రగతిశీల యువజన సంఘం, మాల మహనాడు)ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రానికి సంబంధించిన ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ అసంబద్ధమైన, అనాగరికమైన ఆలోచనల ద్వారా వేయిల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతేనని వారన్నారు. భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్దాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు. దాని దుష్ఫలితాలు నేటికి అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగు తున్నాయిన్నారు. చదువు భూమి ఆభరణాలు ఆయుధాలు అధికారాలు అన్ని కొద్ది మంది చేతుల్లో ఉంచుతుంది మనుస్మృతే అన్నారు. మెజార్టీ ప్రజలు నిషేదించిన మనుస్మృతి భావాలను తుదముట్టించకపోతే ఈ దేశ ప్రజలు వేల ఏండ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల వివక్షతలు అసమానతలు దోపిడీ వంశపారంపర్యంగా కొనసాగి కొందరు కోటీశ్వర్లుగా, కోట్లాది మంది బికార్లుగా శాశ్వతంగా నిలబెడే ప్రమాదం ఉందన్నారు. మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను, ఇప్పుడు విస్తృతంగా ప్రభావంచేస్తుంధన్నారు. భారత, రామాయణ, వేద, ఉపనిషత్తుల అభివృద్ధి, నిరోదక సారాలకు ప్రతినిదులుగా



కొనసాగుతున్నాయన్నారు.

అంతిమంగా దోపిడి వర్గాలకు సైద్దాంతిక పునాదిగా నిలిసిందన్నారు.

కాలక్రమంలో రూపాలలో తేడా వుండవచ్చు కాని

సారం లో తేడా లేదా బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడటానికి, దోపిడివ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అన్నారు.

**బిజెపి, ఆర్.ఎస్.ఎస్ దేశానికి ప్రమాదం**

**పందుల సైదులు**

**తెలంగాణ విద్యావంతుల వేదిక**

1950 లో ప్రస్తుతమున్న రాజ్యాంగం అమలు లోకి వచ్చిందన్నారు. ఈ రాజ్యాంగానికి మనువాద మూలాలపై దాడి చేసే శక్తి వుందన్నారు. దీని ద్వారా ప్రజాస్వామ్య చట్టాలు అమలుకు వచ్చాయి. సామాజిక వర్గాలు కొన్ని ప్రయోజనాలుపొందాయి. ఈమాత్రం వెసులుబాటు ను కూడా అగ్రకుల సంపన్న వర్గాలు,అగ్రకుల సంపన్న వర్గాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘపరివారమర్ శక్తులు భరించలేక పోతున్నాయన్నారు. ఏది ఏమైనా మళ్లి మనుధర్మాన్ని ప్రతిష్టించాలని మనువాద పాలకులు చూస్తున్నారు. మనకెందుకీ అంబెద్కర్ రాజ్యాంగం మనకున్నది మనుధర్మం ని అనంతకుమార్ హెగ్డే(బిజెపి ప్రముఖ నాయకులు మాజీ కేంద్రమంత్రి)అనడం (13-8-2019)గమనార్హం అన్నారు.జొన్నవిత్తుల రామలింగ శాస్త్రి, చిన్నజీయర్ స్వామి నిస్సిగ్గు గా, అనాగరిక పద్ధతిలో బూజుపట్టిన, సనాతన మనుధర్మాన్ని, కుల వ్యవస్థ నుబహిరంగంగా సమర్థించడం చూస్తున్నామన్నారు. గోవాల్కర్ నుండి నేటి మోహన్ భగవత్ దాకా, శ్యాంప్రసాద్ ముఖర్జీ నుండి నేటి మోడి వరకు ఎవరు, ఎప్పుడు ఎక్కడ మాట్లాడినా మన ధర్మం అంటూ మాట్లాడుతున్నారన్నారు. మన ధర్మం అంటే మనుధర్మమే అనడమంటే ఇంతకంటే అనాగరికమైన చర్య మరొకటి ఉండదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



**మనువాదాన్ని పాతరేద్దాం బకరం శ్రీనివాస్**

**మహజన సోషలిస్టు పార్టీ**

1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి రావడంతో నే చట్టం ముందు అందరూ సమానులే అనే భావం ఏర్పడింది. కానీ ఈ రాజ్యాంగాన్ని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రద్దు చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తోందని రాజ్యాంగానికి మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, ఫెడరలిజం సామాజిక న్యాయంవంటి వాటిని పెకిలిస్తుందన్నారు. తిరిగి మధ్యయుగాల కాలంనాటి మనుస్మృతిని ఈ దేశ రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందన్నారు. దీనివల్ల దేశం ఏమి సాధిస్తుంది మత వైషమ్యాలు పెరగడం, కులఘర్షణలు పెరగడం తప్ప సాటి మనిషిని పశువు కంటే నీచంగా చూడడం మినహా మరేమీ సాధించలేము అన్నారు. రాజ్యాంగ రక్షణ ద్వారా దేశాన్ని కులం, మతం, ప్రాంతం, బాషా, లింగ, బేధం లేకుండా ఐక్యంగా ఉంచగలం అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్ వధలబోయే మనుస్మృతి రాజ్యాంగం దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుంధన్నారు. ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుంధన్నారు. మతోన్మాద మారణహోమాలు సృష్టిస్తున్నాయన్నారు. కాబట్టి బహుజన లోకమంతా జాగ్రత్త గా నిలబడాలన్నారు. మనుస్మృతి ని మట్టిలో పాత రేయాల న్నారు.రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల నర్సిరెడ్డి(సిపిఐ(ఎం)), ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, కోట్ల ఆశోక్ రెడ్డి, (డివైఎఫ్ ఐ) తెలంగాణ మాల మహనాడు రాష్ట్ర అధికార ప్రతినిధి గోలి సైదులు, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హాలీడేకి వచ్చారు.. ఇరుక్కుపోయారు

హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం కులుమనాలి పర్యాటకులతో కిటకిటలాడుతోంది. ఒకవైపు శీతాకాలం, మరోవైపు క్రిస్మస్, న్యూఇయర్ వంటి ఈవెంట్లతో వరుస సెలవులు రావడంతో పర్యాటకులు మనాలీకి పోటెత్తారు. దీంతో మంచు కురిసే ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీతో పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. మనాలీకి వెళ్లే రోడ్లపై వాహనాలు క్యూ కట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో మనాలీ నుంచి అటల్ టన్నెల్ వరకు ట్రాఫిక్ రద్దీ ఉందని అధికారులు చెప్తున్నారు. కాగా శీతాకాలంలో పర్యాటకులు మనాలీని సందర్శించేందుకు ఇష్టపడతారు. ఇక్కడి మంచు కురిసే దృశ్యాలు పర్యాటకులకు కనులవిందు అందిస్తాయి. అందుకే బంధువులు, స్నేహితులతో పలువురు పర్యాటకులు డిసెంబర్, జనవరి నెలల్లో మనాలీకి క్యూ కడతారు. అందులోనూ ఆదివారం, క్రిస్మస్ సందర్భంగా వరుస సెలవులు రావడంతో రద్దీ మరింత పెరిగింది.




ఎక్కడికక్కడ రోడ్లు కిక్కిరిసిపోయాయి. పలు ప్రాంతాల నుంచి మనాలీ వెళ్లే విమానాలు కూడా ఫుల్ అవుతున్నాయి. దీంతో సాధారణ ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. తమ ఇక్కట్లను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

# ప్రహారీ గోడ పనులను నిలిపివేయాలి

డిచ్ పల్లి : డిచ్ పల్లి మండలం లోని డలంలోని సుద్దపల్లి-దేవ్ పల్లి సీఎంసీ యాజమాన్యం అక్రమంగా నిర్మించిన ప్రహారీ గోడను నిలిపివేసి, వేంటనే తొలగించాలని మండల బీజేపీ అధ్యక్షులు వెంకట రమణ అన్నారు. ఆదివారం డిచ్ పల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సుద్దపల్లి రెవెన్యూ పరిధిలోని దేవ్పల్లి గ్రామపంచాయతీ తుట్టకుంట కట్ట వెంబడి సీఎంసీ యాజమాన్యం ప్రహారీగోడ నిర్మించటం జరిగిందని, ఇట్టి అక్రమ కట్టడాలు అధికారుల కళ్లకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. సుద్దపల్లి రెవెన్యూకు సంబంధించిన సర్వే నెం. 613లో 10-23 గుంటల భూమి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇలాంటి చర్యలకు సీఎంసీ యాజమాన్యం పాల్పడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. చెరువుకు సంబంధించిన ఇరిగేషన్, ఆర్అండ్ బి అధికారులు ప్రహారీగోడ నిర్మిస్తుంటే ఎలా చూస్తూ ఉన్నారని, ఇట్టి నిర్మాణాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకుంటారన్నారు. లేని యెడల రెవెన్యూకు సంబంధించి సుద్దపల్లి, దేవ్పల్లి, అమృతాపూర్ గ్రామాల్లోని



ప్రజలు చేరుకుని నిరసన, ర్యాలీ కార్యక్రమాలు చేపడుతారన్నారు. ఈ విషయాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పరిశీలించి న్యాయం చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు రవిగౌడ్, అమృతాపూర్ సర్పంచ్ స్వామి, బీజేవైయం మండల అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు దిలీప్, బాలన్న, తేజ, రాజ్కుమార్తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి సిద్ధమవుతోన్న పందెం కోళ్లు..

## వీటికి ఆహారం ఏం ఇస్తున్నారో తెలుసా?

తెలుగు రాష్ట్రాలలో పెద్ద పండుగ సంక్రాంతి. రైతుల పండుగాను మూడు రోజుల పాటు తెలుగు జిల్లాలో వందల కోట్లతో కోళ్లపై పందేలు ఖాస్తు డబ్బుల పండుగగా పందెం రాయుళ్లు సంక్రాంతిని జారుకుంటారు.

ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సంక్రాంతి పందేళ్లకు కోళ్లను తయారు చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు, కోస్తాజిల్లాలో జరగబోయే కోడి పందెలను వీక్షించడానికి ప్రధానంగా సినీ, వ్యాపార ప్రముఖులు, రాజకీయ నాయకులు వస్తారు. 2024 సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నెల రోజుల ముందు నుంచే పందెం రాయుళ్లు కోళ్లకు శిక్షణ ఇస్తున్నారు. కోళ్లను బలపరిచేందుకు వ్యాయామాలు చేయిస్తున్నారు.

కోడి పందెల నిర్వాహకులు పందెం బరిలో నిలిచే కోళ్లను ఎంపిక చేసుకోవడం, వాటికి శిక్షణ, పౌష్టికాహారం శరీర పటుత్వానికి ప్రత్యేక వ్యాయామం చేయిస్తూ పందేం రాయుళ్లు కోళ్లను పందెలకు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగానే కోళ్లల్లో కొవ్వు తగ్గి పోవడానికి ప్రత్యేక వ్యాయామలు చేయిస్తూ బరిలో ఉన్న కోడి మీదికి ఎగురుతూ విరుచుకుపడడానికి మూడు నెలల ముందు నుంచే కోడి శరీర అకృతిని బట్టి కోడికి ఉదయం 30-40 గ్రాముల ఉడకబెట్టిన మటన్, 5 బాదం పప్పు, రెండు వెల్లుల్లి, ఒక ఎండు ఖర్జురా, ఉడికించిన గుడ్డు ముక్కలను ఆహారంగా ఇస్తున్నారు. ఇక సాయంత్రం చోళ్లు, మెరికాలు, గంతులు అందిస్తున్నారు.

పుంజు శరీరం గట్టిపడేందుకు వ్యాయామం..

సంక్రాంతి పండుగకు జరగబోయే కోడి పందెలకు కోళ్లను పెంపకం దారులు తయారు చేస్తున్నారు. పుంజు శరీరం గట్టిపడేందుకు నొప్పులేమైనా ఉంటే తగ్గేందుకు ప్రత్యేక ట్రైనర్లతో నీళ్ల పోతలు, శాఖలు చేయిస్తారు. ఇందుకు వేప, జామాయిల్, కుంకుడు, వెదురు, వాయిల తదితర ఆకులు, తుమ్మ బెరడు, తోక మిరియాలు, పసుపు కొమ్ములు తదితర 20 రకాల వాటిని నీటిలో వేసి గంటల కొద్దీ మరిగిస్తారు. ఈ ద్రావణాన్ని చిన్న తొట్టెలో కోడి తట్టుకునే వేడి వరకు చల్లార్చుతారు. ఆ తర్వాత అందులో పుంజును ఉంచి పైనుంచి ద్రావణం పోస్తూ వారం రోజుల వ్యవధిలో ఒకటి రెండుసార్లు నీళ్లపోతలు చేయిస్తారు. చివరిగా శాఖల కోసం పొయ్యిపై మూకుడిని వేడి చేస్తూ.. అందులో చీప్ లిక్కర్ చిమ్మినప్పుడు వచ్చిన ఆవిరిని మెత్తటి గుడ్డకు పట్టించి దాన్ని కోడి శరీరమంతా అద్దుతారు.



బరిలో నిలబడే కోళ్ల ఎంపికపై ప్రత్యేక శ్రద్ధ..

సంక్రాంతి పందెం బరిలో నిలబడే ప్రత్యర్థి కోడిని ఓడించడమే లక్ష్యంగా పందేం రాయుళ్లు కోడి పుంజులకు శిక్షణ ఇస్తున్నారు. ఇంట్లో, తోటలలో, పొలాలు, చెరువుల వద్ద పెంచే కోడి పుంజుల కంటే ఎక్కువగా నాటుకోళ్ల కేంద్రాలలో కోడి పుంజులను కొనుగోలు చేసి వాటిని పందెలకు సిద్ధం చేయిస్తున్నారు. దేశ, విదేశాలలోని ప్రధాన నగరాల్లో స్థిరపడిన సొంత ఊరివారికీ కోడి పందెలపై ఆసక్తి, ఉత్సాహం ఎక్కువ ఉండడంతో ఆన్‌లైన్ పుంజులను కొనుగోలు చేసి పెంపకదారులకి అధిక మొత్తంలో అడ్వాన్స్ చెల్లిస్తున్నారు.

పందెలకు వాడే కోడి పుంజులు

కోడి పుంజులను వివిధ రంగులలో కాకి, డేగ,నెమలి, అబ్రాస్, పచ్చకాకి, కేతువ తదితర జాతుల నుంచి రెండు సంవత్సరాల పుంజును పందెలకు సిద్ధం చేస్తారు. ఎంపిక చేసుకున్న పుంజులకు ఎలాంటి అనారోగ్య సమస్య లేకుండా వాటికీ వైద్యులతో వారం రోజుల పాటు పర్యవేక్షిస్తారు. పందెం బరిలో గెలవటానికి వ్యాయామ, పౌష్టికహారం అందిస్తూ కోడి పుంజులు తయారు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. సంక్రాంతి పండుగకు మూడు నెలల ముందు నుంచే కోడి పుంజులపై లక్షలలో వ్యాపారం జరుగుతుంది. పందెనికి ఎంపిక చేసుకునే పుంజు సుమారు 50 వేల నుంచి లక్షల రూపాయల్లో డిమాండ్ ఉంటుంది. ఎంపిక చేసుకున్న పుంజు వ్యాయామనికి, పౌష్టికహారం ఖర్చు సుమారు 20 వేల రూపాయల నుంచి 40 వేల రూపాయల దాక పందెం రాయుళ్ళు ఖర్చు పెడుతున్నారు. పందెనికి పుంజును సిద్ధం చేసే ట్రైనరికి 15 నుంచి 25 వేల రూపాయల వరకు జీతాలు ఇస్తున్నారు. ఒక కేంద్రంలో 25 నాటు కోళ్లు ఉన్న సుమారు రూ. 10లక్షల పైనే వ్యాపారం జరుగుతుంది.

# మనుస్మృతి గ్రంధాన్ని తగలబెడుతున్న కెవిపిఎస్ నాయకులు

కంటేశ్వర్: మనుస్మృతి గ్రంధాన్ని నిజామాబాద్ కెవిపిఎస్ నాయకులు సోమవారం తగలబెట్టారు. నిజామాబాద్ జిల్లా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్వాల నరసయ్య మాట్లాడుతూ నేడు బీజేపీ ప్రభుత్వం కులమతాల చిచ్చులు పెడుతూ సనాత ధర్మం అంటూ మనువాదాన్ని తెరపై తీసుకురావాలని సనాతన రాజ్యాంగాన్ని అమలు చేయబోతున్నది దాని రద్దుకై పోరాడుతాం నేడు మనస్మార్తి గంధాన్ని దహనం చేయడం జరిగింది. మానవ హక్కుల పరిరక్షణకై రగిలించుట మంటలు నీవు ఎక్కడకపోయినా నిన్ను కులం వెంటాడుతూనే ఉ ంటుంది అందుకే ఈ కులాన్ని సృష్టించిన హిందూ ధర్మ మతాన్ని నాశనం చేయండి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుధర్మశాస్త్ర దహనము చేయాలి 1927 మహత్ చెరువు నీళ్ల కోసం అంటరాని వారి కోసం అంటరాని వారు పోరాటము చేస్తున్న సమయంలో హిందూ మతం సమాజంలో సృష్టించి స్వార్ధ వ్యవస్థను అంటరానితనాన్ని రూపుమాపుట కొరకు డిసెంబర్ 25న మన ధర్మాన్ని దహనం చేయాలని నిశ్చయించుకున్నార నీ దానిలో భాగంగానే దానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కేతావత్ నెహ్రూ బి మహేష్ , రాజు తదితరులు పాల్గొన్నారు.



# కరిగిపోతున్న సహజ వనరులు.. చోద్యం చూస్తున్న అధికారులు

**- మట్టి తరలిస్తూ కోట్లు గడిస్తున్న అక్రమార్కులు**

**- గుట్టలు గుల్ల చేస్తూ మట్టి తవ్వకాలు**

సిరిసిల్ల: పచ్చదనం పెంపొందించుకునేందుకు ప్రతి ఏటా హరితహారం పేరుతో గత ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసింది కొండలు గుట్టలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది కొంతమంది అక్రమార్కులు అధికారుల తీరుతో గత ప్రభుత్వ లక్ష్యం నీరుగారింది అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా గుట్టలను గుల్ల చేస్తూ సాగుతున్న మట్టి తవ్వకాలతో సహజ వనరులు కరిగిపోతున్నాయి రేయింబవళ్లు తేడా లేకుండా మట్టిని తరలిస్తున్న వ్యాపారులు కోట్లు కొల్లగొడుతున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టరేట్కు కూతవేటు దూరంలో ఉన్న డంపు యార్డ్, చంద్రగిరి వద్ద అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి ఈ వ్యవహారం జిల్లా ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ గత రాజకీయ నేతల హస్తం ఉండడంతో ఉన్నతాధికారులు అడ్డుకోవడానికి ముంద డుగు వేయలేదు విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు సాగిస్తున్న అధికారులే ప్రేక్షక పాత్ర వహించారు రోజు వందలాది టిప్పర్లలో అక్రమంగా మట్టి రవాణా జరుగుతుంది ఉన్నతాధికారులకు కొంతమంది మట్టి అక్రమ రవాణాతో గుట్టలు కరిగిపోతున్నాయని అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు అడ్డుకోవడం కాకుండా అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు కానీ ఫిర్యాదు చేసిన వారి పేరు మాత్రం అక్రమార్కులకు ఈ అధికారులు చెబుతున్నారు బహిరంగంగా సాగుతుంది ఇలా..

కలెక్టరేట్ సమీపంలోని డంపింగ్ యార్డ్ చంద్రగిరి పరిధిలోని గుట్టల నుంచి మట్టిని బహిరంగంగా అక్రమ రవాణా చేస్తున్నారు ఎలాంటి అనుమతులు పొందకుండానే మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి కొన్ని మాసాల నుంచి జిల్లాలోని పలు గుట్టలను అక్రమార్కులు తవ్వుకుంటున్నారు అయినా అధికారులకు మాత్రం చీమకుట్టినట్లు కావడం లేదు రాజకీయ అండదండలతో కొంతమంది బడా రాజకీయ నేతలతో పాటు గుత్తేదారులు ఈ గుట్టల తవ్వకాలకు పాల్పడుతుండడం తో అక్రమ రవాణాను అడ్డుకోవడానికి అధికారులు సాహసం చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి గుట్టల నుంచి మట్టి అక్రమ రవాణా జరుగుతున్నది తెలుసని అయినా రాజకీయ పెద్దల హస్తం ఉండడంతో



తాము చేసేది ఏమీ లేక చూసి చూడనట్లు ఉంటున్నట్లు కొంతమంది అధికారులు చెబుతున్నారు ఇలా రాజకీయ నేతల కబంధహస్తాల్లో సిరిసిల్ల అక్రమాలు జరుగుతున్నాయి గత ప్రభుత్వ రాజకీయ నేతల మాటలు వినకపోతే బదిలీలు సస్పెండ్ చేయించడం ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు చేయించి పట్టించడం లాంటివి చేస్తారనే భయంతో కొంతమంది అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు ఇలాంటి సంఘటనలు ఈ రాజకీయ నేతల వల్ల ఇంతకు ముందు జరగడం వల్లనే ప్రస్తుతం అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి కొన్ని ప్రాంతాల్లో గుట్టలకు మట్టి తీసుకునే అనుమతి ఉన్నప్పటికీ అనుమతికి మించి మట్టిని తవ్వుకు పోతున్నారు అనేక మంది లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ వాటిని అధికారులు చెత్తబుట్టలో పడవేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి

నిబంధనలు బేఖాతరు..

నిబంధనల ప్రకారం గుట్టలను లీజుకు తీసుకోవాలి మైనింగ్ శాఖా అధికారులు అనుమతి ఇచ్చేవరకు ఎలాంటి తవ్వకాలు చేపట్టకూడదు. కానీ అలాంటిది ఏమీ లేకుండానే అక్రమార్కులు జోరుగా తవ్వకాలు జరుపుతూ ప్రతిరోజు వందలాది టిప్పర్లతో అక్రమంగా రవాణా చేస్తూ లక్షలు సంపాదిస్తున్నారు ఈ ప్రభుత్వమైనా ప్రత్యేక దృష్టిసారించి రాజకీయ నేతలకు చెక్ పెడితేనే అధికారులు జిల్లాలో ఎలాంటి భయం లేకుండా పని చేసే అవకాశం ఉంది ప్రస్తుతం మాత్రం అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ పట్టుకోవాల్సిన అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గుత్తేదారులకు వరంగా మారింది ప్రధానంగా అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాల్సిన మైనింగ్ రెవెన్యూ శాఖలు చేతులు ముడుచుకునే ఉన్నాయని ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయి.

# ఆర్ఏఆర్ఎస్ భూములపై వైకాపా కన్ను

కర్నూలు,: రాష్ట్రంలో వైకాపా జిల్లా కార్యాలయాలకు విలువైన ప్రభుత్వ భూములు, కార్పొరేషన్ స్థలాలను కట్టబెట్టే ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా నంద్యాలలోని ప్రాంతీయ పరిశోధన స్థానం (ఆర్ఏఆర్ఎస్) భూములను వైకాపా కార్యాలయానికి కేటాయించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలంటూ వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి గతేడాది కలెక్టర్‌ను కోరారు. ఆర్ఏఆర్ఎస్‌లోని సర్వేనంబరు 370ఏ/1బిలో ఎకరా స్థలం కేటాయిస్తూ ఈ ఏడాది జనవరి 5న అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.15-20 కోట్ల వరకు ఉ ం డగా, ప్రభుత్వ విలువ రూ.1,93,60,000గా చూపించారు. ఏడాదికి రూ.వెయ్యి అద్దె చెల్లించేలా ఒప్పందం చేసి విలువైన స్థలం అప్పగించినట్లు సమాచారం. ఈ స్థలంలో ప్రస్తుతం ఆర్ఏఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్లు ఉన్నాయి. ఇందులో నాలుగు క్వార్టర్లను వైకాపా కార్యాలయంగా మార్చేందుకు అడుగులు పడుతున్నాయి. చిత్రమేమిటంటే.. ప్రస్తుతం ఈ నాలుగు క్వార్టర్లలోని ఓ క్వార్టర్‌లో సుజానమ్మ అనే అటెండరు నివసిస్తూ నెలకు రూ.5 వేల అద్దె చెల్లిస్తున్నారు. ఇలా చూసినా.. ఈ 4 క్వార్టర్లకు ఏడాదికి మొత్తంగా రూ.2.40 లక్షల అద్దె వస్తుంది. వైకాపా కార్యాలయానికి కేవలం రూ.వెయ్యి అద్దెతో కట్టబెట్టడం వివాదాస్పదమైంది. ఈ క్వార్టర్లలో అద్దెకుంటున్న రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగుల కుటుంబాలు వెంటనే ఖాళీ చేయాలని, నాలుగు క్వార్టర్ల స్థలం వేరేవారికి




అప్పగించామని.. ఇది రెవెన్యూ ఆధీనంలో ఉందంటూ అధికారులు సెల్‌ఫోన్‌లో హెచ్చరించిన ఆడియో సందేశం సామాజిక మాధ్యమాల్లో విస్తృతమవుతోంది. దీనిపై పరిశోధన స్థానం ఏడీఆర్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా.. తన దృష్టికి రాలేదని సమాధానమిచ్చారు. కర్నూలు నగరంలోనూ విలువైన స్థలాలను దక్కించుకునేందుకు పావులు కదులుతున్నాయి. ఎకరంన్నర స్థలానికి తగ్గకుండా కేటాయించాలంటూ ఉన్నతాధికారులకు వైకాపా నాయకులు ప్రతిపాదించారు. అనుకూలంగా ఉన్న స్థలాల వివరాలివ్వాలని రెవెన్యూ అధికారులను కోరడంతోపాటు రాజ్‌విహార్‌లోని ఆర్టీసీ స్థలం, టీజీ కళాక్షేత్రం ఎదురుగా ఎకరాపైగా ఉన్న ఆర్‌అండ్‌బీ క్వార్టర్ల స్థలం, ఆర్ఎస్ సర్కిల్‌లోని 1.60 ఎకరాల ఆగ్రోస్ స్థలం, సిల్వర్ జూబ్లీ కళాశాల సమీపంలోని స్థలాలను ప్రతిపాదించారు. ఈ స్థలాలు నగర నడిబొడ్డులో ఉండటంతో రూ.కోట్లలో ధర పలుకుతోంది.

# అడుగేస్తే.. ఆక్రమణే


పిఠాపురం, సామర్లకోట: పురపాలక సంఘాల్లోని ప్రభుత్వ స్థలాలపై కొందరు అక్రమార్కులు కన్నేసి పాగా వేస్తున్నారు. పెద్దల సహకారంతో దర్జాగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు అనువైన స్థలాలను పురపాలక అధికారులు గుర్తించి సంబంధిత శాఖకు బదలాయిస్తారు. అలాంటి స్థలాలు, చెరువు గట్లను అక్రమార్కులు ఆక్రమిస్తున్నారు. అందులో శాశ్వత భవనాలు నిర్మిస్తున్నారు. వీటికి అనుమతి లేకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అదే గూడు లేని పేదలు ప్రభుత్వ స్థలంలో చిన్న పాక వేసుకుంటే అధికారులు వెంటనే పీకిపారేస్తారు. పట్టణాల్లో పెరుగుతున్న భూ ఆక్రమణలు, అధికారుల తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోం ది. సామర్లకోట పట్టణంలో పురపాలక సంఘ ఖాళీ స్థలాలు, బహిరంగ మరుగుదొడ్లు స్థలాన్ని, చెరువు గట్లను ఆక్రమించి భవనాలు నిర్మించారు. ఈ పట్టణ నడిబొడ్డున ఉన్న నీలమ్మ చెరువు నీటిని పూర్వం తాగునీటికి వినియోగించేవారు. ఈ చెరువు గట్టుపై నడక దారి, పచ్చదనంతో ఉ ద్యానంగా అభివృద్ధికి రూ.లక్షల్లో నిధులు వెచ్చించినా, ఆ దిశగా ప్రగతికి నోచుకోలేదు. అక్రమార్కుల చర్యలతో రోజురోజుకు చెరువు గర్భం మూసుకుపోతోంది. గట్టు ఆక్రమణకు గురవుతోంది. ఇక్కడ గట్టు చుట్టూ లయన్స్‌క్లబ్, వివేకానంద, సొసైటీ, పాఠశాల భవనాలు నిర్మించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రైతు భవనం, కల్యాణ మండపం నిర్మించారు. పెద్దాపురం పాత బస్టాండు సమీపంలోని చెరువు ఆక్రమణకు గురైంది. దీని పక్కన ఉంటున్న వ్యక్తి తన స్థలంతో పాటు చెరువును ఆనుకుని ఉన్న సుమారు వెయ్యి గజాల స్థలాన్ని ఆక్రమించి చుట్టూ ప్రహరీ నిర్మించాడు. దీనిపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. పట్టణంలో ఆర్‌అండ్‌బీ రహదారి పక్కన చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయి. పిఠాపురం పట్టణంలో రోడ్ల పక్కన ప్రభుత్వ స్థలాలు ఆక్రమార్కుల గుప్పెట్లోకి వెళ్తున్నాయి. రెండేళ్ల క్రితం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఆక్రమణలు పూర్తి స్థాయిలో తొలగించారు. మార్కెట్ సెంటర్ నుంచి జగ్గయ్య చెరువు వరకూ దుకాణాలు, ఇళ్లు కూల్చేశారు. ఈ పట్టణ నడిబొడ్డున ఉన్న నీలమ్మ చెరువు నీటిని పూర్వం తాగునీటికి వినియోగించేవారు. ఈ చెరువు గట్టుపై నడక దారి, పచ్చదనంతో ఉద్యానంగా అభివృద్ధికి రూ.లక్షల్లో నిధులు వెచ్చించినా, ఆ దిశగా ప్రగతికి నోచుకోలేదు.

# రాష్ట్రంలో పెరిగిన చలి తీవ్రత.. ఎల్లో అలెర్ట్ జారీ

హైదరాబాద్ : రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకీ పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గత రెండు రోజుల క్రితంతో పోలిస్తే ఆదివారం రాత్రి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పది డిగ్రీల దిగువకు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆసిఫాబాద్‌లో 8, గిన్నెదరిలో 8, బేలలో 9.1, బజార్‌హత్నూర్‌లో 9.3, నిర్మల్‌లో 9.5, డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లోనూ ఉ ష్ణోగ్రతలు పడిపోయాయి. జంట నగరాల్లో అత్యల్పంగా 15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో మూడు రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉ ందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మూడు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీచేశారు. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉందని చెప్పారు. చలికి తోడుగా భారీ పొగ మంచు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**30 విమానాల దారి మళ్లింపు ..**

పొగమంచుతో ముఖ్యంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులే కాకుండా విమాన రాకపోకలకూ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తాజాగా హైదరాబాద్ వాతావరణం దృష్ట్యా శంషాబాద్‌లోని పొగమంచు కారణంగా, ఎయిర్‌పోర్టుకు రావాల్సిన 30 విమానాలను అధికారులు దారి మళ్లించారు.



**నగర శివారులో మంచు దుప్పటి ..**

రాష్ట్రంలో గత మూడు నాలుగు రోజులుగా పలు జిల్లాల్లో చలి తీవ్రత పెరిగింది. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మంచు దుప్పటిలా కమ్మేస్తుంది. విపరీతంగా పడుతున్న మంచు వల్ల రహదారులన్నీ మంచుతో కమ్మేస్తున్నాయి. చలి తీవ్రత బాగా పెరగడంతో వృద్ధులు, చిన్నారులు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. రోడ్లన్నీ పొగతో కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా ఏర్పడుతోంది. ఇంకా కొన్ని రోజులు చలి తీవ్రత ఇలాగే ఉండవచ్చని.. వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చలిలో బయట తిరగకూడదని చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు దట్టంగా ఉన్న ఉన్ని దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో వృద్ధులు గుండెపోటుకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# విశాఖపట్నం పోర్టులో పేరుకుపోయిన బొగ్గు నిల్వలు

విశాఖపట్నం పోర్టులో బొగ్గు నిల్వలు పేరుకుపోయాయి. ఏకంగా 1.4 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు పేరుకుపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ నుంచి దిగుమతి చేసుకున్న కోల్ ధరతో పోలిస్తే..

తక్కువ ధరకు లభిస్తున్న దేశీయ బొగ్గు లభిస్తుండడంతో విదేశాల నుంచి బొగ్గును కొనుగోలు చేసేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. బొగ్గు ధరలలో వ్యత్యాసం కారణంగా కొనుగోళ్లు ఆగిపోయాయి. దీంతో 1.4 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు కొనుగోలుకు నోచుకోలేదు. మరో రెండు రోజుల్లో ఇంకో లక్ష టన్నులు దిగుమతి అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడర్స్, అధికారులు తలలు పట్టుకుంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్, ఇతర కంపెనీలకు అవసరమైన థర్మల్, కోకింగ్, స్టీమ్ బొగ్గును విశాఖపట్నం ట్రస్ట్ నిర్వహిస్తుంది. సంవత్సరానికి 2 మిలియన్ టన్నుల థర్మల్, 7 మిలియన్ టన్నుల కోకింగ్, 10 మిలియన్ టన్నుల ఆవిరి బొగ్గు నిర్వహణ కార్యకలాపాలు జరుగుతాయి. పోర్ట్ కార్గో హ్యాండ్లింగ్‌లో బొగ్గు వాటా దాదాపు 25 నుంచి 30 శాతం. విశాఖ నుంచి కొందరు విక్రేతలు.. ఇక్కడి అవసరాలకు అనుగుణంగా దేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు విదేశాల నుంచి కూడా బొగ్గును దిగుమతి చేసుకుంటున్నారు. వాటిని పోర్టులో నిర్వహించి ఆయా పరిశ్రమల డిమాండ్ మేరకు విక్రయిస్తున్నారు. అయితే కొన్ని నెలలుగా పోర్టులో బొగ్గు నిల్వలు



పెరుగుతూ వస్తున్నాయి.

ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, చైనా నుంచి స్టీమ్ బొగ్గు పోర్టుకు దిగుమతి అవుతుంది. ఇందులో ఇండోనేషియా, దక్షిణాఫ్రికా దేశాల నుంచి వచ్చే బొగ్గు నాణ్యమైనదని, అందుకే వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. విశాఖ తదితర ప్రాంతాల నుంచి కొందరు వ్యాపారులు తమ తమ దేశాల్లో వీటిని కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో స్టీమ్ బొగ్గు ధర పెరిగింది. దీంతో ఇండోనేషియా, దక్షిణాఫ్రికా నుంచి దిగుమతి చేసుకునే బొగ్గు ధర విశాఖ పోర్టుకు చేరే సరికి టన్నుకు రూ.9000 నుంచి రూ.9500 వరకు విక్రయించాల్సి వస్తోంది. కాగా, కోల్ ఇండియా ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి నేరుగా విక్రయాలను ప్రారంభించింది. ఎవరైనా ఆర్డర్ ఇస్తే.. కోల్ ఇండియా కంపెనీ స్టీమ్ కోల్ తీసుకుంటోంది. దీంతో టన్ను దేశీయ బొగ్గు ధర విశాఖపట్నం వచ్చేసరికి రూ.5,200 నుంచి రూ.5,800 వరకు ధర పలుకుతోంది. విదేశీ బొగ్గు ధరతో పోలిస్తే 4000 తక్కువ. ఈ పరిస్థితిలో బొగ్గు అవసరం ఉన్న కంపెనీలు దేశీయ బొగ్గును కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. దీంతో విదేశాల నుంచి వచ్చే స్టీమ్ బొగ్గు నిల్వలు పోర్టులో పేరుకుపోతున్నాయి.

ఇతర దేశాల నుంచి బొగ్గు తీసుకురావడానికి వ్యాపారులు 3 నుంచి 6 నెలల ముందుగానే ఆర్డర్లు ఇవ్వాలి. దానికి అనుగుణంగా కార్గోషిప్‌లు ఇక్కడి నుంచి బయలుదేరుతాయి. ఇక్కడ కొనుగోళ్లు జరగక.. ఆపలేని పరిస్థితి నెలకొంది. దీంతో వస్తున్న ఓడల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుని పోర్టులో నిల్వ చేస్తున్నారు. ఇప్పటివరకు పోర్ట్ దిగుమతి చేసుకున్న 1.4 మిలియన్ టన్నుల స్టీమ్ బొగ్గు నిల్వలను సేకరించింది. గత నెల రోజులుగా వ్యాపారులు ఎవరూ ఆర్డర్లు ఇవ్వకపోవడంతో ఆయా దేశాల నుంచి బొగ్గు దిగుమతి నిలిచిపోయింది. గత ఉత్తర్వుల ప్రకారం ఈ వారంలో రెండు నౌకల నుంచి సుమారు లక్ష టన్నుల ఆవిరి బొగ్గు ఓడరేవుకు చేరుతుంది. ఓడరేవులోని బొగ్గు అంతా అయిపోయిన తర్వాత ఇప్పుడు వస్తున్న ఓడల నుంచి ఎలా దిగుమతి చేసుకోవాలి. ఎక్కడెక్కడ ఎన్ని రోజులు నిల్వ ఉంచాలనే దానిపై వ్యాపారులు, పోర్టు అధికారులు ఆలోచిస్తున్నారు

# హన్మకొండ జిల్లాలో మరో రోడ్డు ప్రమాదం




హన్మకొండ : జిల్లాలోని ఎల్కతుర్తి లో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. టాటా మ్యాజిక్ బోల్తా పడింది. ఈ ఘటనలో పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి. హన్మకొండ నుంచి వేములవాడ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టైరు రాడ్ ఊడిపోయి టాటా మ్యాజిక్ వాహనం బోల్తా పడింది. దీంతో వాహనం నుంచి భారీగా పొగ వస్తోంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణపాయ నష్టం జరగలేదు.

నిన్న ఆర్టీసీ బస్సు టైర్లు ఊడిపోయిన ప్రాంతంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. 3రోజుల క్రితం ఇదే ప్రాంతంలో లారీ-కారు ఢీకొన్న ఐదుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. రోడ్డు ప్రమాదాలకు ఎల్కతుర్తి కేంద్రంగా మారింది.

ఈప్రమాదంపై పోలీసులు కేసు నవోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ప్రపంచాన్ని వణికించిన భూకంపాలు ఇవే..!

ప్రపంచంలో 2023లో భారీ స్థాయిలో భూకంపాలు సంభవించాయి. వీటివల్ల అపార ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ ఏడాది ప్రపంచంలో వచ్చిన కొన్ని ప్రధాన భూకంపాల గురించి తెలుసుకుందాం..!

ఫిబ్రవరి 6: టర్కీ-సిరియా భూకంపం

ఈ ఏడాది ఫిబ్రవరి 6న టర్కీ, సిరియాలో భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. టర్కీ దక్షిణ, మధ్య ప్రాంతంలో భూమి రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో కంపించింది. సిరియాలో ఉత్తర, పశ్చిమ ప్రాంతంలో భూప్రకంపనలు వచ్చాయి. కొన్ని గంటల వ్యవధిలోనే 7.8 తీవ్రతతో మరోసారి భూకంపం వచ్చింది. భూమిలోపల 95 కిమీ లోపల భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉంది. ఈ విపత్తులో అపార ఆస్తి నష్టం జరిగింది.

ఈ భూకంపంలో 59,259 మంది ప్రాణాలు కోల్పోయారు. టర్కీలో 50,783 మంది కాగా.. సిరియాలో 8,476 మంది మృత్యువాతపడ్డారు. టర్కీ జనాభాలో 1.4 కోట్ల మంది ప్రభావితమయ్యారని అంచనా. సుమారు 1.5 లక్షల మంది నిరాశ్రయులయ్యారని ఐరాస అంచనా వేసింది.

మార్చి 18: గుయాస్ భూకంపం, ఈక్వెడార్

దక్షిణ ఈక్వెడార్‌లో 2023 మార్చి 18న భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.8 తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం ఎల్ ఓరో, అజువే, గుయాస్ ప్రావిన్స్‌లలో భారీ నష్టాన్ని కలిగించింది. దాదాపు 446 మంది గాయపడ్డారు. 16 మంది మరణించారు. ఈక్వెడార్ జనాభాలో దాదాపు సగం మంది 8.41 మిలియన్ల మంది ప్రజలు ఈ భూకంపంతో ప్రభావితులయ్యారు. దేశంలోని మొత్తం 24 ప్రావిన్సుల్లోని 13 ప్రావిన్సుల్లో భూమి కంపించింది.

మార్చి 21: ఆఫ్ఘనిస్థాన్ భూకంపం

2023, మార్చి 21న ఆఫ్ఘనిస్థాన్‌లోని బదక్షన్ ప్రావిన్స్‌లో భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూమి కంపించింది. దాదాపు 1000 కిలోమీటర్ల వైశాల్యంలో భూమి కంపించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని 9 ప్రావిన్స్‌లలో ప్రజలు ఈ భూకంపంతో ప్రభావితమయ్యారు. కనీసం 10 మంది మరణించారు. 80 మంది గాయపడ్డారు. 665 కంటే ఎక్కువ ఇళ్లు ధ్వంసమయ్యాయి.

ఈ భూకంపం కారణంగా పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, రావల్పిండి, లాహోర్, క్వెట్టా, పెషావర్‌లలో ప్రకంపనలు వచ్చాయి. కొండ చరియలు విరిగిపడటంతో కారకోరం హైవే మూసుకుపోయింది. బునెర్ జిల్లాలో డజన్ల కొద్దీ ఇళ్లు కూలిపోయి 40 మంది గాయపడ్డారు. ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా జమ్ము కశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి.

సెప్టెంబరు 8: మొరాకో భూకంపం

2023 సెప్టెంబరు 8న మొరాకోలోని మరకేష్-సఫీ ప్రాంతంలో భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.8-6.9 తీవ్రతతో భూమి కంపించింది. దాదాపు 2,960 మంది ప్రాణాలు కోల్పోయారు. మరకేష్‌లోని చరిత్రాత్మక ప్రదేశాలు ధ్వంసమయ్యాయి. స్పెయిన్, పోర్చుగల్, అల్జీరియాలో కూడా భూప్రకంపనలు కనిపించాయి.

మొరాకో చరిత్రలో నమోదు చేయబడిన అత్యంత బలమైన భూకంపాల్లో ఇది ప్రధానమైంది. 1960 అగాదిర్ భూకంపం తర్వాత దేశంలో అత్యంత ఘోరమైన భూకంపం ఇదే. 2023లో టర్కీ-సిరియా భూకంపం తర్వాత ఇందులోనే అత్యంత ఎక్కువ ప్రాణ నష్టం సంభవించింది. 1,00,000 మంది పిల్లలతో సహా మరకేష్, అట్లాస్ పర్వతాల పరిసర ప్రాంతాల్లో 2.8 మిలియన్ల మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

అక్టోబర్ 7: హెరాత్ భూకంపం, ఆఫ్ఘనిస్తాన్

2023 అక్టోబర్ 7న పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లోని హెరాత్ ప్రావిన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.3 తీవ్రతతో భూమి కంపించింది. గంటల వ్యవధిలో వరుసగా నాలుగు సార్లు భూకంపం రావడం భారీ నష్టాన్ని కలిగించింది. మొదటి రెండు భూకంపాలు అక్టోబర్ 7న హెరాత్ నగరానికి సమీపంలో సంభవించాయి. అక్టోబర్ 11, 15 తేదీల్లో అదే ప్రాంతంలో మరో రెండు భూకంపాలు 6.3 తీవ్రతతో సంభవించాయి.

ఈ భూకంపాల్లో 1,482 మంది ప్రాణాలు కోల్పోయారు. 2,100 మందికి గాయాలయ్యాయి. 43,400 మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1,14,000 మందికి మానవతా సహాయం



అవసరమైందని అంచనా. క్షతగాత్రుల సంఖ్య ఎక్కువ స్థాయిలో ఉండటంతో సరైన ఆస్పత్రి సౌకర్యాలు అందలేదు. ఆసుపత్రులు కిక్కిరిసిపోయాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

నవంబర్ 3: నేపాల్ భూకంపం

2023 నవంబర్ 3న నేపాల్ కర్నాలీ ప్రావిన్స్‌లోని జాజర్‌కోట్ జిల్లాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.7 తీవ్రతతో భూమి కంపించింది. 154 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 375 మంది గాయపడ్డారు. పశ్చిమ నేపాల్, ఉత్తర భారతదేశం అంతటా భూప్రకంపనలు కనిపించాయి. 2015 నుంచి నేపాల్‌లో సంభవించిన అత్యంత ఘోరమైన భూకంపం ఇదే కావడం గమనార్హం.

మరణాల్లో జాజర్‌కోట్ జిల్లాలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. పశ్చిమ రుకుమ్ జిల్లాలో 52 మంది మరణించారు. మరణించిన వారిలో 78 మంది పిల్లలు కూడా ఉ?న్నారు. నేపాల్‌లోని పదమూడు జిల్లాల్లో దాదాపు 62,039 ఇళ్లు ప్రభావితమయ్యాయి. వాటిలో 26,550 ఇళ్లు కుప్పకూలాయి.

నవంబర్ 17: మిండనావో భూకంపం, ఫిలిప్పీన్స్

2023 నవంబర్ 17న ఫిలిప్పీన్స్ మిండనావో ద్వీపంలోని సారంగని ప్రావిన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించింది. ఈ విపత్తులో 11 మంది మరణించారు. 730 మంది తీవ్రంగా గాయపడ్డారు. పొరుగున ఉన్న ఇండోనేషియాలో కూడా ప్రకంపనలు వచ్చాయి. 644 ఇళ్లు కూలిపోగా.. 4,248 ఇళ్లు దెబ్బతిన్నాయి.

# విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ఉద్రిక్తత



విజయవాడ: బెంజ్ సర్కిల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కాకాని వెంకటర్నతం వర్ధంతి కార్యక్రమం రసాభాసగా మారింది. కాకాని విగ్రహానికి 'జై భారత్' పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ నివాళులర్పిస్తున్న సమయంలో మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాకాని తనయుడు తరుణ్‌కు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి అనుచరులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వెంకటరత్నం వారసుడు తరుణ్ కాదంటూ రవి అనుచరులు నినాదాలు చేశారు. ఓ సమయంలో ఆయనపైకి దూసుకొచ్చారు. బెంజ్ సర్కిల్‌లోని కాకాని విగ్రహం తొలగిస్తున్నప్పుడు పోరాడిన వాళ్లని పక్కనపెట్టి, రాజకీయ లబ్ధి కోసం ఇప్పుడు విగ్రహం పెట్టారని రవి అనుచరులు తరుణ్‌పై మండిపడ్డారు. వారి ఆందోళనతో తరుణ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# రోడ్డుపైనే ధాన్యం..భయం భయంగా ప్రయాణం

**- రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం**

**- తరచూ ప్రమాదాలు.. పట్టించుకోని అధికార యంత్రాంగం**

జిన్నారం: కొందరు రైతులు రహదారులపైనే ధాన్యాన్ని ఆరబోస్తుండడంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీయేడు ఈ సమయం వచ్చిందంటే చాలు.. రహదారుల వెంట భయం భయంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో రోడ్డుపైన ఉన్న వడ్ల కుప్పలు కనిపించకపోవడంతో.. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

అయినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవ డం లేదు. రోడ్లపై వడ్లు పోయకూడదని రైతులకు అవగాహన కల్పించడం లేదు. ఇప్పటికైనా వారు స్పందించి.. రైతులకు అవగాహన కల్పించి రోడ్లపై ధాన్యం ఆరబో యకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు. జిన్నారం మండల పరిధిలోని జిన్నారం, అన్నారం ప్రధాన రహదారి, అటు వడ్డేపల్లి బొంతపల్లి ప్రధాన రహ దారి, పటాన్చెరువు కొడకంచి జిన్నారం రహదారి, పటాన్‌చెరు శివనగర్, సోలక్పల్లి జిన్నారం రహదారి తదితర ప్రాంతాల్లో ధాన్యాన్ని రోడ్డుపైనే ఆరబోస్తున్నారు. దాంతో ఈ రోడ్లగుండా ప్రయాణాలు సాగించాలంటే ప్రజలు జంకు తున్నారు. దీనికితోడు ప్రస్తుతం చలికాలం కావడంతో సాయంత్రం ఆరు గంటల నుంచి చీకటి కమ్మేసుకుంటు న్నదని.. ఈ నేపథ్యంలో రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలు కని పించకపోవడంతో తరచూ ప్రమాదాలు కూడా జరుగు తున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



జిన్నారం మండలంలోని ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తులు అత్యధికంగా జరిగే సోలక్పల్లి, రాళ్లకత్వ, శివానగర్, ఊట్ల, మంగంపేట, జిన్నారం, జంగంపేట, కొడకంచి, వావిలాల, చౌదరి గూడెం, లక్ష్మీపతి గూడెం, నల్తూరు, కొర్లకుంట, మంత్రి కుంట, మాదారం, తదితర ప్రాంతాల్లో వరిధాన్యం ఎక్కువగా పండిస్తుంటారు. ఈ ప్రాంతాల్లో రహదారులపై ఎక్కువగా ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ఈ ప్రాంత రైతులకు ఎప్పడికప్పుడు అవగాహన కల్పించడంలో వ్యవసాయ అధికారులు, ఐకెపి అధికార వర్గాలు విఫలమయ్యాయి.అధికారులు అవగాహన కల్పించండి..

ఇదే ప్రధాన రహదారుల గుండా వ్యవసాయ శాఖ, ఐకెపి, అధికారులు ప్రయాణాలు సాగిస్తుంటారని.. వారికి ఈ సమస్య అసలు కనిపించడం లేదా? ఒకవేళ కనిపించినా మనకెందుకులే అంటూ మిన్నకుంటున్నారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ధాన్యం కోతకు వచ్చే సమయ ంలోనే అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. రోడ్లపై ధాన్యం పోయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు

సూర్యాపేట: సూర్యాపేట జిల్లాలోని హుజూర్ నగర్ లో రేషన్ షాపును పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం, ఇతర సేవల నాణ్యతను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మిల్లర్లు రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే రైస్ మిల్లర్లపై తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించినా, దుర్వినియోగం చేసిన తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని ఆయన వార్నింగ్ ఇచ్చారు. విశాఖపట్నం పోర్టులో పేరుకుపోయిన బొగ్గు నిల్వలు దాదాపు 70 నుంచి 75 శాతం రేషన్ బియ్యాన్ని మిల్లర్లు, ఇతర అసాంఘిక సంస్థలు రీసైకిల్ చేస్తున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా పరిగణిస్తుంది అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బియ్యం రీసైక్లింగ్ చేయడంలో ఎంత



పెద్ద వారి ప్రమేయం ఉన్నా చట్ట పరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌పై దాదాపు 56,000 కోట్ల రూపాయల భారీ అప్పుల భారం మోపింది.. కర్ణాటక, తమిళనాడుకు బియ్యం విక్రయాలను పరిశీలిస్తున్నామన్నారు.

# బాక్సింగ్ డే టెస్టుకు వరుణుడి గండం.. నిరాశలో ఫ్యాన్స్

దక్షిణాఫ్రికా గడ్డపై టీమిండియా ఇప్పటికే టీ20, వన్డే సిరీస్‌లను ఆడేసింది. మంగళవారం నుంచి రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి టెస్టు సెంచూరియన్ వేదికగా జరగనుంది.

అయితే ఈనెల 26 నుంచి జరిగే బాక్సింగ్ డే టెస్టుకు వరుణుడి గండం పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారు.

ఆది, సోమ వారాలలో సెంచూరియన్‌లో భారీ వర్షం కురిసింది. తొలి టెస్టు ప్రారంభమయ్యే మంగళవారం రోజు కూడా 80 శాతం వర్షం కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్టు వెల్లడించింది. దీంతో క్రికెట్ అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా సెంచూరియన్‌లో టీమిండియా ప్రాక్టీస్ సెషన్ కూడా రద్దయినట్లు సమాచారం అందుతోంది.

కాగా టీమిండియా చాలా కాలం తర్వాత టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఇప్పటివరకు దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ ఒక్క సిరీస్ కూడా గెలవలేదు. ఒకవేళ సిరీస్ గెలిస్తే సఫారీ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ రికార్డు సాధించనున్నాడు. అటు గతంలో దక్షిణాఫ్రికాపైనే రోహిత్ ఓపెనర్‌గా అవతారం ఎత్తి సక్సెస్ అయ్యాడు. ఇప్పుడు తన కెరీర్ చరమాంకంలో ఉన్న




దశలో రోహిత్ ఎన్నో అంచనాలతో టెస్ట్ సిరీస్‌లో బరిలోకి దిగుతున్నాడు. వన్డే ప్రపంచకప్‌లో జట్టును విజయపథం నడిపి ఫైనల్ వరకు తీసుకువెళ్లాడు. కానీ ఫైనల్లో ఓడిపోవడంతో అతడితో పాటు అభిమానులు ఆవేదన చెందుతున్నారు. ఆ ఆవేదన నుంచి బయటపడాలంటే దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌లో రోహిత్ అటు ఆటగాడిగా..

ఇటు సారథిగా రాణించాల్సి ఉంది. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు సెంచూరియన్‌లో, రెండో టెస్టు కేప్‌టౌన్ వేదికగా జనవరి 3 నుంచి జరుగుతాయి.

# సంబురంగా క్రిస్మస్ వేడుకలు

ఆరర్మూర్: పట్టణంలోని క్రిస్మస్ వేడుకలు సోమవారం సంబురంగా నిర్వహించుకున్నారు. మండలంలోని పిప్రి గ్రామములోని ఎల్- షద్దాయ్ చర్చ్ నందు క్రిస్మస్ పండగ ఘనంగా నిర్వహించారు. దైవ సేవకులు పాస్టర్ జి శేఖర్ ఇడ్విన్ మాట్లాడుతూ - ప్రపంచ మానవాళి కొరకు క్రీస్తు యేసు పుట్టాడని ఇది ప్రపంచానికి గొప్ప పండుగ అని, ప్రజలంతా క్రీస్తు మార్గంలో నడవాలని బోధించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాటల నడుమ క్రిస్మస్ పండుగ ఆనందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ జి శేఖర్ ఎడ్విన్ సంఘ పెద్దలు, యవనస్తులు పాల్గొన్నారు



# తొలిసారిగా ఆసీస్‌పై ఘన విజయం

భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియాను మట్టికరిపించి సొంతగడ్డపై చరిత్రాత్మక విజయం అందుకుంది. సమిష్టి ప్రదర్శనతో రాణించి కంగారూ జట్టుపై మొట్టమొదటి టెస్టు గెలుపు నమోదు చేసింది.మరోరోజు ఆట మిగిలి ఉండగానే జయకేతనం ఎగురవేసి సత్తా చాటింది.కాగా భారత్ ఏకైక టెస్టు ఆడేందుకు ఆస్ట్రేలియా మహిళా జట్టు ముంబైకి వచ్చింది. ఇరు జట్ల మధ్య వాంఖడే వేదికగా డిసెంబరు 21న మ్యాచ్ ఆరంభమైంది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, భారత బౌలర్ల దెబ్బకు 219 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగించింది. పూజా వస్త్రాకర్ నాలుగు, స్నేహ్ రాణా మూడు, దీప్తి శర్మ రెండు వికెట్లు పడగొట్టి ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కకావికలం చేశారు. ఈ క్రమంలో బ్యాటింగ్ ఆరంభించిన భారత్‌కు ఓపెనర్లు షఫాలీ వర్మ 40, స్మృతి మంధాన 74 పరుగులతో అదిరిపోయే ఆరంభం అందించారు. మిడిలార్డర్‌లో రిచా ఘోష్ 52, జెమీమా రోడ్రిగ్స్ 73 పరుగులతో దుమ్ములేపారు. ఇక లోయర్ ఆర్డర్‌లో దీప్తి శర్మ 78, పూజా వస్త్రాకర్ 47 పరుగులతో అద్వితీయ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. ఇలా బ్యాటర్లంతా సమిష్టిగా రాణించడంతో భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 406 పరుగులకు ఆలౌట్ అయి ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆస్ట్రేలియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి 233 పరుగులు సాధించింది. ఎలాగైనా తిరిగి పుంజుకోవాలని పట్టుదలగా పోరాడింది. అయితే,



భారత బౌలర్ల ముందు ఆసీస్ పప్పులు ఉడకలేదు. టాపార్డర్, మిడిలార్డర్ పర్వాలేదనిపించినా..నాలుగో రోజు ఆటలో లోయర్ ఆర్డర్ కుప్ప కూలిపోయింది. స్నేహ్ రాణా నాలుగు వికెట్లుతో చెలరేగగా.. పూజా ఒకటి, రాజేశ్వరి గైక్వాడ్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ రెండేసి వికెట్లు పడగొట్టి ఆసీస్‌ను కట్టడి చేశారు. దీంతో 261 పరుగులకు ఆస్ట్రేలియా మహిళా జట్టు ఆలౌట్ అయింది. ఈ క్రమంలో స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు ఆదివారం నాటి నాలుగో రోజు ఆటలోనే మ్యాచ్‌ను ముగించేసింది. స్మృతి మంధాన 38, జెమీమా రోడ్రిగ్స్ 12 పరుగులతో ఆఖరి అజేయంగా నిలవగా.. 18.4 ఓవర్లలోనే టార్గెట్‌ను పూర్తి చేసింది. మంధాన ఫోర్ బాది విజయాన్ని ఖరారు చేయగా.. ఎనిమిది వికెట్ల తేడాతో జయభేరి మోగించింది.

# వాళ్లిద్దరిలో ఒక్కరికే ఛాన్స్..

## షమీ స్థానంలో అతడే!

ప్రపంచ నంబర్ వన్ టీమిండియా సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు సన్నద్ధమైంది. సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్-2023 ఫైనల్లో ఎదురైన పరాభవాన్ని మరిపించేలా చరిత్రాత్మక విజయం అందుకోవాలని పట్టుదలగా ఉంది. కాగా పేస్‌కు అనుకూలించే విదేశీ గడ్డపై ముఖ్యంగా SENA దేశాల(సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా)పై టెస్టు సిరీస్ గెలిస్తే ఆ మజానే వేరు! అయితే, టీమిండియా ఈ నాలుగు దేశాల్లోని మూడు ఆతిథ్య జట్లను మాత్రమే టెస్టు సిరీస్‌లో ఓడించగలిగింది.

సౌతాఫ్రికాలో మాత్రం ఇంతవరకు భారత జట్టుకు ఈ ఫీట్ సాధ్యం కాలేదు. ఈసారైనా ఆ అపవాదును చెరిపివేయాలని రోహిత్ సేన పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో సఫారీ టీమ్‌తో తలపడే తుదిజట్టు కూర్పు ఎలా ఉంటే బాగుంటుందన్న అంశంపై భారత మాజీ క్రికెటర్లు తమ అభిప్రాయాలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా గౌతం గంభీర్ తన అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. బౌన్సీ పిచ్‌లు ఉన్న సౌతాఫ్రికాలో టీమిండియా ఒక్క స్పిన్నర్‌తో బరిలోకి దిగితే చాలని ఈ సందర్భంగా గౌతీ అభిప్రాయపడ్డాడు. రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లలో ఒకరిని మాత్రమే ఆడించాలని



సూచించాడు. అదే విధంగా జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలోని పేస్ దళంలో శార్దూల్ ఠాకూర్‌కు చోటిచ్చిన గంభీర్.. మహ్మద్ షమీ స్థానంలో ప్రసిద్ కృష్ణను ఆడిస్తే బాగుంటుందని సూచించాడు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మకు ఓపెనింగ్ జోడీగా యశస్వి జైశ్వాల్‌ను ఎంచుకున్న ఈ మాజీ ఓపెనర్.. శుబ్‌మన్ గిల్ వన్‌డౌన్‌లో వస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నాడు. ఈ మేరకు స్టార్ స్పోర్ట్స్ షోలో గంభీర్ తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

# రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన డబ్ల్యుఎఫ్ఐ మాజీ చీఫ్



భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రెజ్లింగ్ నుంచి శాశ్వతంగా వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. 12ఏళ్ల పాటు రెజ్లింగ్ సేవలు అందించానని, క్రీడలతో తనకు ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నట్లు తెలిపారు. చైర్మన్‌గా సుదీర్ఘకాలం పాటు భారత రెజ్లింగ్ సమాఖ్యకు సేవలు అందించానని బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వెల్లడించారు. మరోవైపు భారత రెజ్లింగ్ సమాఖ్యపై వివాదం జరుగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నూతనంగా ఎన్నికైన భారత రెజ్లింగ్ సమాఖ్య కొత్త ప్యానెల్‌ను కేంద్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. డబ్ల్యూఎఫ్ఐ, క్రీడా శాఖ నిబంధనలకు విరుద్ధంగా పోటీల నిర్వహణకు కొత్త అధ్యక్షుడు సంజయ్ సింగ్ సిద్ధమయ్యారు. అండర్-15, అండర్-20 జాతీయ రెజ్లింగ్ పోటీలు నిర్వహించాలని ప్రకటన కూడా చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని నందినీ నగర్, గోండాలో ఈ నెలాఖరులోపు నిర్వహిస్తామని చెప్పారు. పోటీల్లో పాల్గొనేందుకు రెజ్లర్లకు సమయం ఇవ్వకుండా ప్రకటించడంపై క్రీడాకారుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి.

యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎంపిక చేసిన ప్రదేశాల్లోనే సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ రెజ్లింగ్ పోటీలను నిర్వహించాల్సి ఉంటుంది. దానికి విరుద్ధంగా సంజయ్ సింగ్ ప్రకటన చేయడంతో కొత్త ప్యానెల్‌ను కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ సస్పెండ్ చేసింది. మళ్లీ ఉత్తర్వులు ఇచ్చే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది.

# షమీ ఉన్నా.. లేకపోయినా పెద్దగా తేడా ఉండదు



పటిష్ట టీమిండియాను తక్కువగా అంచనా వేసే పరిస్థితి లేదని సౌతాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా అన్నాడు. గత దశాబ్దకాలంగా భారత జట్టు టెస్టుల్లో మరింత ప్రమాదకారిగా మారిందని.. వారిని ఓడించడం అంత సులువేమీ కాదని పేర్కొన్నాడు. ముఖ్యంగా టీమిండియా బౌలర్లు అద్భుతంగా రాణిస్తూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారని కొనియాడాడు. సౌతాఫ్రికా పర్యటనలో భాగంగా టీ20 సిరీస్‌ను 1-1తో సమం చేసిన భారత్.. వన్డే సిరీస్‌ను 2-1తో గెలుచుకుంది. ఈ క్రమంలో.. సఫారీ గడ్డపై అందని ద్రాక్షగా ఉన్న టెస్టు సిరీస్ విజయంపై కన్నేసింది. ప్రొటిస్ జట్టుపై పైచేయి సాధించి చరిత్రాత్మక గెలుపు నమోదు చేయాలని పట్టుదలగా ఉంది. ఇందుకోసం ఇప్పటికే రోహిత్ సేన నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. ఇరు జట్ల మధ్య మంగళవారం (డిసెంబరు 26) నుంచి తొలి టెస్టు ఆరంభం కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా టీమిండియా పేసర్ మహ్మద్ షమీ గైర్హాజరీ గురించి ప్రశ్న ఎదురుకాగా ఆసక్తికర సమాధానమిచ్చాడు. షమీ జట్టుతో లేకపోయినా.. అతడి స్థానాన్ని భర్తీ చేసే ఏ టీమిండియా బౌలర్ అయినా తమను ఒత్తిడిలోకి నెట్టగలడని బవుమా పేర్కొన్నాడు. భారత బౌలింగ్ విభాగం పటిష్టమైందని..

వారిని తేలికగా తీసుకోమని స్పష్టం చేశాడు. "ఒక క్రికెటర్‌గా.. ముఖ్యంగా బ్యాటర్‌గా అత్యుత్తమైన ప్రత్యర్థితో తలపడాలని భావించడం సహజం. మహ్మద్ షమీ అలాంటి కోవకే చెందుతాడు. అతడు అద్భుతమైన పేసర్. మాలో చాలా మంది అతడి బౌలింగ్‌లో ఆడాలని కోరుకుంటారు. అయితే, అతడు లేకపోయినా టీమిండియా.. టీమిండియానే.. అతడి స్థానంలో ఎవరు వచ్చినా మాపై ఒత్తిడి పెంచగలడు. ఎందుకంటే భారత బౌలింగ్ లైనప్ ప్రస్తుతం అలా ఉంది. సొంతగడ్డపై ఆడటం మాకు సానుకూలాంశమే అయినా.. టీమిండియా వంటి పటిష్ట జట్టుతో పోటీ అంటే సవాలే.

# ఈ ఏడాది అత్యధిక వికెట్లు పడగొట్టిన టాప్-10 బౌలర్లు వీరే



భారత క్రికెట్ జట్టు 2023లో ఎన్నో అద్భుత విజయాలు సాధించింది. మూడు ఫార్మాట్లలోనూ తిరుగులేని విజయాలు సొంతం చేసుకుంది. అయితే దురదృష్టవశాత్తూ ఐసీసీ వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఓడిపోయింది. భారత క్రికెట్ జట్టుకు ఈ ఏడాదిలో అత్యంత చేదు జ్ఞాపకం ఇదేనని చెప్పుకోవచ్చు. ప్రపంచకప్ ఫైనల్ సంగతి పక్కన పెడితే టీమిండియా ఆటగాళ్లు వ్యక్తిగతంగా ఎన్నో రికార్డులు కొల్లగొట్టారు. బ్యాటింగ్, బౌలింగ్ పరంగా క్రికెట్‌లో తమదైన ముద్రవేశారు. సీనియర్ ఆటగాళ్లతో పాటు యంగ్ ప్లేయర్లూ తమ ప్రతిభతో ప్రపంచ క్రికెట్‌పై చెరగని ముద్ర వేశారు. ముఖ్యంగా 2023లో భారత బౌలర్లు ప్రపంచ క్రికెట్‌ను శాసించారని చెప్పడంలో తప్పులేదు. ఈ ఏడాది జరిగిన వన్డే ప్రపంచకప్ ఇందుకు నిదర్శనం. 2023లో భారత బౌలర్లు వన్డే ఫార్మాట్‌లో మునుపెన్నడూ లేని విధంగా వికెట్ల పంట పండించారు. భారత బౌలర్లు ఈ ఏడాది వన్డే ఫార్మాట్‌లో మొత్తం 289 వికెట్లు పడగొట్టారు. తద్వారా ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. 1998లో 286 వికెట్లు తీసిన భారత్, 1999లో కూడా 283 వికెట్లు పడగొట్టి వరుసగా 2వ, 3వ స్థానాలను ఆక్రమించింది. ఈ ఏడాది టీమిండియా పేసర్లు సరాసరి 27.4 బంతులకు ఒక వికెట్ తీశారు. భారత్ మినహా మరే ఇతర జట్టు ఈ ఘనత సాధించలేదు. ఈ ఏడాది భారత్ తరపున ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్లను విషయానికొస్తే.. 2023లో భారత్ తరపున వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కుల్దీప్ యాదవ్ నిలిచాడు. ఈ ఏడాది 30 మ్యాచుల్లో ఏకంగా 49 వికెట్లు పడగొట్టాడీ చైనామన్ బౌలర్. కుల్ దీప్ తర్వాత మహ్మద్ సిరాజ్ 25 మ్యాచ్‌లు ఆడి 44 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇక మూడో స్థానంలో నిలిచిన మహ్మద్ షమీ కేవలం 19 మ్యాచ్‌ల్లోనే 43 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఎస్. లమిచానే (43), షాహిన్ షా అఫ్రీది (42), హారిస్ రవూఫ్ (40), ఆడమ్ జంపా(38), మహేశ్ తీక్షణ (37), మార్కో జాన్సెన్ (33), షోరీఫుల్ ఇస్లాం (32) వికెట్లతో టాప్-10 లిస్టులో చోటు సంపాదించారు.

# వచ్చే ఐపిఎల్ సీజన్‌కు హార్దిక్ దూరం?

వచ్చే ఐపిఎల్ సీజన్‌కు హార్దిక్ దూరం ముంబయి: 2024 ఐపిఎల్ సీజన్‌కూ ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య దూరమయ్యాడు. రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలను ముంబయి ఫ్రాంచైజీ హార్దిక్ పాండ్యకు అప్పగించింది. గుజరాత్ టైటాన్స్ సారథిగా ఉన్న అతడిని తీసుకొచ్చి మరీ కెప్టెన్ అంటూ ప్రకటించేసింది. వచ్చే ఐపిఎల్ సీజన్‌లో హార్దిక్ పాండ్య ఆడకపోవచ్చని సమాచారం. ఐసిసి వన్డే ప్రపంచ కప్‌లో గాయపడిన పాండ్య స్వదేశంలో ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌తోపాటు దక్షిణాఫ్రికా పర్యటనకూ దూరమయ్యాడు. కనీసం అఫ్గాన్‌తో టి20 సిరీస్‌కైనా జట్టులోకి వస్తాడని భావించినా ప్రయోజనం లేకపోయింది. గాయం తీవ్రత కారణంగా అఫ్ఘన్ సిరీస్‌తోపాటు 2024 ఐపిఎల్‌లోనూ ఆడటం కష్టమేనని తెలిసింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఉన్న దృష్ట్యా అతడి విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి బిసిసిఐ ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.



ఐపిఎల్‌లో పాండ్య గైర్హాజరుపై ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువరించలేదు.

# సఫారీలతో టెస్టు సిరీస్‌లో వికెట్ కీపర్ అతడే




దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత్.. మంగళవారం (డిసెంబర్ 26) నుంచి సఫారీలతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆరంభించనుంది. సెంచూరియన్ వేదికగా జరగాల్సి ఉన్న తొలి టెస్టు కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్న టీమిండియా.. ఫైనల్ లెవన్ కోసం తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఈ క్రమంలోనే స్పెషలిస్టు వికెట్ కీపర్‌గా కెఎస్ భరత్ ఉన్నా స్టార్ బ్యాటర్ కెఎల్ రాహుల్‌కే ఆ బాధ్యతలను అప్పజెప్పుతోంది. ఈ విషయాన్ని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ చెప్పాడు.తొలి టెస్టు ఆరంభానికి ముందు నిర్వహించిన ప్రీ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. ఈ సిరీస్‌లో కెఎల్ రాహులే వికెట్ కీపర్‌గా ఉంటాడని అన్నాడు. గతంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లలో వికెట్ కీపర్‌గా ఉన్న రాహుల్, టెస్టులలో ఈ బాధ్యతలు తీసుకుంటుండటం ఇదే ప్రథమం. టెస్టు సిరీస్‌కు ముందే ఈ విషయాన్ని తాము రాహుల్‌తో చర్చించామని, అందుకు అతడు కూడా అంగీకరించాడని ద్రావిడ్ చెప్పుకొచ్చాడు. కాగా భారత క్రికెట్ జట్టుకు ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత ఇదే తొలి టెస్టు మ్యాచ్. ఈ మ్యాచ్‌తోనే టీమిండియా తర్వాతి డబ్ల్యూటీసీ సైకిల్ (2023-2025)కి సన్నద్ధమవనుంది. ఇన్నాళ్లూ టెస్టులలో కీలక పాత్ర పోషించిన ఛతేశ్వర్ పుజారా, అజింక్యా రహానే వంటి ఆటగాళ్లు లేకుండానే భారత్ బరిలోకి దిగబోతోంది. రోహిత్, కోహ్లీలు ఉన్నా యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ వంటి యువ ఆటగాళ్లకు ఈ సిరీస్ చాలా కీలకం కానుంది.

# జట్టుతో చేరిన కోహ్లీ..

దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన విరాట్ కోహ్లీ ఇటీవలే 'ఫ్యామిలీ ఎమర్జెన్సీ' అని చెప్పి తిరిగి స్వదేశానికి వచ్చిన విషయం తెలిసిందే. ప్రత్యేకించి కారణం తెలియరాకపోయినా భారత జట్టు ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడుతుంటే కోహ్లీ మాత్రం ఉన్నఫళంగా భారత్‌కు రావడం అనుమానాలకు తావిచ్చింది. అయితే సఫారీ జట్టుతో ఈనెల 26 నుంచి మొదలుకాబోయే తొలి టెస్టు నాటికి అతడు అందుబాటులో ఉంటాడని బీసీసీఐ స్పష్టతనిచ్చింది. అందుకు అనుగుణంగానే కోహ్లీ కూడా..

నేడు టీమిండియాతో కలిశాడు. సెంచూరియన్ వేదికగా జరగాల్సి ఉన్న తొలి టెస్టు కోసం భారత జట్టు ప్రాక్టీస్ ముమ్మరం చేసింది. వన్డే వరల్డ్ కప్ తర్వాత తొలిసారి బరిలోకి దిగబోతున్న రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్‌లు నెట్స్‌లో శ్రమిస్తున్నారు. ఆదివారం వారికి కోహ్లీ కూడా జతకలిశాడు. కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక బాక్సింగ్ డే టెస్టుగా జరుగబోయే తొలి టెస్టు ఈనెల 26 నుంచి మొదలుకానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ తుది జట్టు ఎలా ఉండనుంది..? అనేది ఆసక్తిని కలిగిస్తోంది. స్టార్ పేసర్ మహ్మద్ షమీ గాయం కారణంగా సిరీస్



నుంచి తప్పుకోగా ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్‌లూ దూరమయ్యారు. ఈ నేపథ్యంలో పేసర్లుగా ముకేశ్ కుమార్, ప్రసిధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్‌లలో ఎవరికి ఛాన్స్ దక్కొచ్చు..? అన్నదానిపై ఆసక్తి నెలకొంది.

# శ్రీజకు కాంస్యం



హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ యువ ప్యాడ్లర్ ఆకుల శ్రీజ.. జాతీయ టేబుల్ టెన్నిస్ (టీటీ) చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం కైవసం చేసుకుంది. సీనియర్ ఇంటర్ స్టేట్ టోర్నీ సెమీఫైనల్లో పరాజయం పాలైన శ్రీజ కాంస్యం ఖాతాలో వేసుకుంది.

ఆదివారం జరిగిన సెమీస్‌లో శ్రీజ 11-9, 9-11, 11-9, 5-11, 6-11, 9-11 తేడాతో మాంటీ చేతిలో ఓడింది. అంతకుముందు క్వార్టర్ ఫైనల్లో శ్రీజ 7-11, 11-8, 11-5, 11-9, 12-10 తేడాతో సయాలి వాణిపై విజయం సాధించింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**